జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 259, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -17 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

తెలంగాణలో ఒకేసారి నాలుగు పథకాలు అమలు.. ఫుల్ డిటైల్స్..

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఇప్పటికే.. మహిళలకు ఉచిత బస్సు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఫ్రీ కరెంట్, ఆరోగ్యశ్రీ సాయం రూ.10లక్షలకు పెంపు తదితర వాటిని అమలు చేసింది.. రైతులకు రుణమాఫీ సైతం చేసింది.. అయితే.. మరికొన్ని పథకాలను క్షేత్రస్థాయిలో ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది.. మరికొన్ని రోజుల్లో మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, మిగతా..2లో

సైఫ్ అలీ ఖాన్ పై దాడి... లారెన్స్ బిష్ణోయ్ ను ప్రస్తావిస్తూ బీజేపీపై విరుచుకుపడ్డ కేజ్రీవాల్

- సైఫ్ పై దాడి జరిగిందనే విషయం తెలిసి షాక్ కు గురయ్యానన్న కేజ్రీవాల్
- సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే... సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్న
- మహారాష్ట్రలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై మండిపాటు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కేపీ పాల్ సంచలన ఆరోపణలు

- రేవంత్ రెడ్డి కట్టిన పన్నులతోనే ఢిల్లీలో కాంగ్రెస్ కార్యాలయాన్ని నిర్మించిందన్న పాల్
- మోదీ, రేవంత్ రెడ్డిలను ఎదుర్కొనే సత్తా తనకే ఉందని వ్యాఖ్య
- రెడ్ల పార్టీలలోని బీసీలు బయటకు రావాలని పిలుపుం

కేరళలో జీవ సమాధి కలకలం...

మృతదేహాన్ని బయటికి తీసిన పోలీసులు

కేరళలో ఓ వ్యక్తి జీవ సమాధి అయినట్టు వార్తలు

హైకోర్టు ఉత్తర్వులతో సమాధిని తవ్విన పోలీసులు

పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలింపు

భారీగా అనర్హులు... పెన్షన్ కట్

అమరావతి : సామాజిక పెన్షన్లను పెద్ద మొత్తంలో పెంచి ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం లబ్దిదారులకు అందిస్తోంది. నిజానికి దేశంలో ఎక్కడా లేని విధంగా నాలుగు వేల రూపాయలను పెన్షన్ గా అందించే ఏకైక స్టేట్ గా ఏపీ నిలిచింది. దీని కోసం వేలాది కోట్ల రూపాయలు ఖజానా నుంచి ఖర్చు అవుతున్నాయి. / అయితే అర్హులు ఎంతమంది ఉన్నా పెన్షన్లు ఎంత మొత్తం అయినా ఇచ్చే విషయంలో తప్పు లేదు. కానీ అనర్హులు పెన్షనర్లుగా ఉంటే మాత్రం అది ప్రజా ధనం వృధా కింద లెక్క. అంతే కాదు చాలా మంది అర్హులకు అన్యాయం జరిగినట్లుగా కూడా చూడాలి. ఈ నేపధ్యంలో అనర్హులను భోగస్ లబ్దిదారులను ఏరివేసేందుకు కూటమి సర్కార్ ఆ మధ్య కాలంలో పెద్ద ఎత్తున ప్రత్యేక సర్వేను నిర్వహించింది.

2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే ఏపీ లక్ష్యం..

టెక్నాలజీ మనుషులను ఎక్కడికో తీసుకెళ్లింది: చంద్రబాబు

సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం

గతంలో తాను టెక్నాలజీ గురించి మాట్లాడితే హేళన చేశారని వెల్లడి

ఇప్పుడు సెల్ ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి వచ్చిందని వివరణ

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి అని అన్నారు. కానీ గత ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారని వ్యాఖ్యానించారు. అదే సమయంలో అమరావతిని కూడా భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరైనా వెనుకాడే పరిస్థితి నెలకొందని తెలిపారు. గతంలో తాను టెక్నాలజీ గురించి, ఐటీ గురించి మిగతా..2లో

తెలంగాణలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం... ఢిల్లీ ప్రజలు మాకు అవకాశమివ్వాలి: రేవంత్ రెడ్డి

రైతులకు రూ.2 లక్షలు ఇచ్చామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామన్న సీఎం

ఢిల్లీలోను అవకాశమిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వెల్లడి

ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి

ఢిల్లీ : తెలంగాణలో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఢిల్లీ ప్రజలను ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీని అమలు చేశామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు. ఢిల్లీలోనూ తమకు అవకాశమిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో విజయవంతంగా హామీలను అమలు చేస్తున్నామన్నారు. రైతులకు రుణమాఫీ చేశామన్నారు. నరేంద్రమోదీ, అరవింద్ కేజ్రీవాల్... వీరి పేర్లు మాత్రమే వేర్వేరు అని, కానీ అబద్దాలు చెప్పడంలో ఇద్దరూ ఒకటే అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీలు ఇచ్చింది. అలాగే ఉచిత రేషన్ కిట్లు, నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.8,500, మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఆర్థిక సాయం, రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా వంటి హామీలు ఇచ్చింది.

రేవంత్ రెడ్డి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పోస్టర్‌ను విడుదల చేయడంపై బండి సంజయ్ విమర్శలు

- ఢిల్లీలోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బండి సంజయ్ వ్యాఖ్య
- మోసపూరిత హామీలతో హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకు వెళ్లి ఓడిపోయిందని వెల్లడి
- తెలంగాణలో విఫలమైన మాదిరే ఢిల్లీలోను హామీలు విఫలమవుతాయని జోస్యం

ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి

2026 జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త వేతనాలు

ఒక్కటైన 2 శాటిలైట్లు.. డాకింగ్ సక్సెస్ వెనుక ఇస్రో ప్లానేంటి !

హైదరాబాద్: ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు .. ఇవాళ అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను

7 గంటల పాటు ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ

- ఈ-కార్ రేసులో ముగిసిన ఈడీ విచారణ
- రూ. 45 కోట్లు పౌండ్లుగా మార్చి పంపడంపై ఈడీ ప్రశ్నలు
- రెండో సీజన్ లో ఏస్ నెక్స్ట్ తప్పుకోవడంపై కూడా ప్రశ్నల వర్షం

హైదరాబాద్ : ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఉదయం 10.30 గంటలకు ఈడీ కార్యాలయంలోకి కేటీఆర్ వెళ్లారు. ఏడు గంటలకు పైగా కేటీఆర్ ను ఈడీ అధికారులు విచారించారు. విచారణ మధ్యలో కేటీఆర్ కు లంచ్ బ్రేక్ ఇచ్చిన ఈడీ అధికారులు... భోజన విరామం అనంతరం కేటీఆర్ ను మరింత లోతుగా ప్రశ్నించినట్టు సమాచారం. కారు రేసు నిర్వహణలో విదేశీ మిగతా..2లో

బాబు ఇంటికి అమిత్ షా..



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు ఇంటికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా రానున్నారు. ఈ నెల 18న ఏపీ పర్యటనకు వస్తున్న అమిత్ షా.. చంద్రబాబు ఇంట్లో విందుకు హాజరుకానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న కేంద్ర హోంమంత్రి ప్రత్యేకంగా చంద్రబాబు ఇంటికి వెళ నుండటం రాజకీయంగా ఆసక్తిరేపుతోంది. / రెండు రోజుల మిగతా..2లో

ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

న్యూఢిల్లీ : ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్లకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి వస్తాయి. త్వరలో కొత్త కమిషన్ కు చైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు. మరోవైపు, శ్రీహరికోటలోని షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది.

ఒక్కటైన 2 శాటిలైట్లు..

డాకింగ్ సక్సెస్ వెనుక ఇస్రో ప్లానేంటి !

మొదటి పేజి తరువాయి

డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో .. షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

సైఫ్ అలీ ఖాన్ పై దాడి...

లారెన్స్ బిష్ణోయ్ ను ప్రస్తావిస్తూ బీజేపీపై విరుచుకుపడ్డ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ పై దుండగుడు కత్తితో దాడి చేసిన ఘటన యావత్ దేశాన్ని షాక్ కు గురి చేస్తోంది. ప్రస్తుతం ఆయన ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ స్పందిస్తూ... బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గుజరాత్ లోని సబర్మతి జైల్లో ఉన్నప్పటికీ నిర్భయంగా వ్యవహరిస్తున్నాడని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు రక్షణ కల్పిస్తున్నట్టుగా కనిపిస్తోందని చెప్పారు. ఎంతో సురక్షితమైన ప్రదేశంలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ నివసిస్తున్నారని... ఆయన ఇంట్లో ఆయనపై దాడి జరగడం ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. సైఫ్ పై దాడి జరిగిందనే విషయం తెలిసి తాను షాక్ కు గురయ్యానని అన్నారు. ముంబైలో నివసిస్తున్న వారికి అక్కడి ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోతోందని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. సైఫ్ పై దాడి జరిగిన నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంపై పలు అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. గతంలో సల్మాన్ ఖాన్ ను అటాక్ చేశారని, బాబా సిద్దిఖీని చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే... సామాన్య ప్రజల సంగతి ఏమిటని ప్రశ్నించారు. మహారాష్ట్రలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మంచి పాలన అందించడం లేదు, ప్రజలకు రక్షణ కల్పించడం లేదని మండిపడ్డారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై బీజేపీ ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవా స్పందించారు. ఏ ఆధారాలతో ఈ విధంగా కేజ్రీవాల్ మాట్లాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీలో మీరు అధికారంలో ఉన్నారని... ఢిల్లీలో మీ ప్రభుత్వ హయాంలో నెలకొన్న దారుణ పరిస్థితుల గురించి మాట్లాడాలని అన్నారు. ం

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కేఏ పాల్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి తెలంగాణలో వసూలు చేసిన పన్నులతో ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించుకుందని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో రెడ్డి రాజ్యాన్ని పడగొట్టి... బీసీ రాజ్యాన్ని నిర్మించాల్సి ఉందన్నారు. ఈరోజు ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోదీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఎదుర్కొనే సత్తా తనకు తప్ప ఎవరికీ లేదన్నారు. వరంగల్‌లో మీట్ ది ప్రెస్ పెట్టకుండా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనను అడ్డుకున్నారని ఆరోపించారు. తాను సదాశివపేటను అభివృద్ధి చేసినట్లుగా వరంగల్ జిల్లాను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీని గెలిపించాలని ప్రజలకు సూచించారు. వంద రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తామన్నారు. కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణలో ఇన్వెస్టర్లను పక్కన పెట్టి అదానీకి అన్నీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రెడ్ల పార్టీలలోని బీసీలు బయటకు రావాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొందామన్నారు. చిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాశాంతి గెలుస్తుందని, తాను ముఖ్యమంత్రిని కావడం ఖాయమన్నారు.

కేరళలో జీవ సమాధి కలకలం...

మృతదేహాన్ని బయటికి తీసిన పోలీసులు

న్యూఢిల్లీ : కేరళలో ఓ వ్యక్తి జీవ సమాధి అయినట్టు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. ఆ వ్యక్తి పేరు గోపన్ స్వామి. తిరువనంతపురంకు చెందిన గోపన్ స్వామి జీవ సమాధిలోకి వెళ్లారంటూ ఇటీవల ఆయన కుటుంబ సభ్యులు ప్రచారం చేశారు. ఈ మేరకు పోస్టర్లు వేశారు. అయితే గోపన్ స్వామి జీవ సమాధి అయ్యాడన్న విషయం బంధువులకు, స్థానికులకు తెలియకపోవడంతో ఈ వ్యవహారం అనుమానాలు రేకెత్తించింది. దీనిపై గోపన్ స్వామి కుమారులు రాజేశన్, సనందన్ స్పందిస్తూ... తాను జీవ సమాధి అయ్యేటప్పుడు ఎవరూ చూడరాదని తమ తండ్రి చెప్పాడని, అందుకే తాము ఎవరికీ చెప్పలేదని వెల్లడించారు. ఈ వ్యవహారం ప్రభుత్వ వర్గాల వరకు వెళ్లడంతో, సబ్ కలెక్టర్ ఆల్ ఫ్రెడ్ ఓవీ రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని నెయ్యటింకర వద్ద ఉన్న ఓ దేవాలయం సమీపంలో గోపన్ స్వామి జీవ సమాధి అయినట్టు కుటుంబ సభ్యులు చెప్పగా.... ఆ సబ్ కలెక్టర్ పోలీసుల సాయంతో ఆ ప్రదేశానికి వెళ్లారు. ఆ సమాధిని తవ్వుతుండగా కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దాంతో, హైకోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్న అధికారులు... భారీగా పోలీసులను రంగంలోకి దింపి తవ్వకం కొనసాగించారు. సమాధి లోపల కూర్చుని ధ్యానం చేస్తున్న స్థితిలో గోపన్ స్వామి మృతదేహం కనిపించిందని, సమాధిలో ఆయన ఛాతీవరకు పూజా సామగ్రితో నింపారని పోలీసులు వెల్లడించారు. కాగా, గోపన్ స్వామి మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులు పోస్టుమార్టం కోసం తిరువనంతపురం వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు.

బాబు ఇంటికి అమిత్ షా..

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర పర్యటనకు వస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంట్లో విందు భేటీ జరపనున్నారు. అమిత్ షా కోసం చంద్రబాబు ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. ఏపీలో ప్రత్యేక వంటకాలను తయారు చేయిస్తున్నారు. తాపేశ్వరం కాజా, బందరు లడ్డూతోపాటు గోదావరి వంటకాలను కేంద్ర హోంమంత్రి కోసం సిద్ధం చేయాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. అదేవిధంగా శాఖాహార, మాంసాహారాలతో రాగి సంకటిని తయారు చేయిస్తున్నారు. బీజేపీ, టీడీపీ మధ్య సంబంధాలు బలోపేతమవుతున్నాయనేందుకు ఈ భేటీ సంకేతంగా చెబుతున్నారు. అధికారిక పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వస్తున్న అమిత్ షా ఎన్ఐడీఎం, ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ ను ప్రారంభించనున్నారు. ఈ నెల 19న జరిగే ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు కేంద్ర ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలకు రాష్ట్రానికి వస్తున్న అమిత్ షాను తమ ఇంటికి రావాల్సిందిగా చంద్రబాబు ఆహ్వానించడంతో ఒక రోజు ముందుగా వచ్చి చంద్రబాబు ఇంట్లో విందు ఆరగించనున్నారు. ఇక రాష్ట్రంలో శాంతిభద్రతలు, మావోయిస్టుల ప్రభావంతోపాటు కూటమి పార్టీల మధ్య రాజకీయ ఎత్తుగడలపై అమిత్ షా చర్చించనున్నారు.

తెలంగాణలో ఒకేసారి నాలుగు పథకాలు అమలు.. ఫుల్ డిటైల్స్..

మొదటి పేజి తరువాయి

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనుంది.. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం ఇవాళ్టి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం నుంచి ఫీల్డ్ సర్వే తర్వాత.. ఈ నెల 21నుంచి 24 వరకు గ్రామసభలు, డేటా ఎంట్రీ చేయనున్నారు. ఈ డేటా ఆధారంగా తుది జాబితాకు మంత్రులు ఆమోదం తెలపనున్నారు.

రైతు భరోసా..

ఇక రైతు భరోసా కోసం అధికారులు క్షేత్రస్థాయిలో సన్నాహక చర్యలు ప్రారంభించారు. ఈ నెల 26న సాగుకు అనుకూల భూములకు మాత్రమే పెట్టుబడి సహాయం ఎకరానికి రూ.12 వేలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో దీనిపై అధికారులు సర్వేకు సిద్ధమయ్యారు. ఈనెల 20 వరకు సర్వే జరుగనుంది. సర్వే అనంతరం సాగుకుయోగ్యం కాని భూముల లిస్ట్?ను గ్రామ పంచాయతీల్లో డిస్?ప్లే చేస్తారు. 21 నుంచి 25 వరకు గ్రామ సభలు నిర్వహించి ఆమోదం తీసుకుంటారు. జనవరి 26న రైతు భరోసా డబ్బులను అర్హులైన రైతుల ఖాతాలో జమ చేయనున్నారు.

కొత్త రేషన్ కార్డులు..

గణతంత్ర దినోత్సవం ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత రేషన్ కార్డులు జారీ కానున్నాయి. కొత్త రేషన్ కార్డుల మంజూరుతోపాటు.. పాత రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. కేబినెట్ సబ్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, కమిషనర్‌లకు క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం పంపిస్తారు. అనంతరం గ్రామసభల్లో జాబితాను ప్రకటించనున్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాది 12 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సైతం తెలంగాణ ప్రభుత్వం చేయనుంది.. ఇది కూడా జనవరి 26 నుంచి అమలు చేయనుంది..

ఇందిరమ్మ ఇళ్ల పథకం..

అలాగే.. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సైతం ప్రారంభించనుంది.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ఇప్పటికే క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయింది.. ఇళ్ల లబ్ధిదారులకు పలు విడతల్లో రూ.5లక్షలను ఇవ్వనుంది.

2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే ఏపీ లక్ష్యం..

మొదటి పేజి తరువాయి

మాట్లాడితే అవహేళన చేశారని, కానీ ఇవాళ అదే టెక్నాలజీ తిండి పెట్టడం కాదు... మనుషులను ఎక్కడికో తీసుకెళుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇప్పటిరోజుల్లో సెల్ ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొందని అన్నారు. అప్పట్లోనే రెండో తరం ఆర్థిక సంస్కరణల గురించి ఆలోచించానని, మలేసియాలో మెరుగైన రోడ్లను చూసి, భారత్ లోనూ అలాంటి రోడ్లు ఉండాలని అప్పటి ప్రధాని వాజ్ పేయికి వివరించానని చంద్రబాబు గుర్తుచేశారు. నిధులు ఎక్కడ్నించి వస్తాయని వాజ్ పేయి అన్నారని, దాంతో ఆయనకు రోడ్ల నిర్మాణంలో అనుసరించే వివిధ పద్ధతులు వివరించానని చెప్పారు. ఇప్పుడు ఫోర్ లేన్, సిక్స్ లేన్, 14 లేన్ల రహదారులు కూడా వచ్చాయని అన్నారు. హైదరాబాదుకు 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్డు, 5 వేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు తీసుకువచ్చామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ ద్వారానే అత్యధిక ఆదాయం వస్తోందని తెలిపారు. "ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అభివృద్ధి చేసి, సంపద సృష్టించి, పెరిగిన ఆదాయంతో మళ్లీ అభివృద్ధి చేస్తూనే, సంక్షేమ పథకాలకు నాంది పలికి, సాధికారతకు నిరంతరం చర్యలు తీసుకుంటామని చెప్పాం. ఇప్పుడు విజన్ 2047ని నిర్దేశించుకున్నాం. అందులో నిర్దిష్టమైన అంశాలకు స్థానం కల్పించాం. ఒక వ్యక్తి పూర్తిగా ఆనందంగా ఉంటే ఆ వ్యక్తి కుటుంబం పూర్తిగా ముందుకు పోయే పరిస్థితి ఉంటుంది. గతంలో తల్లిదండ్రులను వారి పిల్లలు సరిగ్గా చూసుకోలేని పరిస్థితి ఉండేది. ఇవాళ మేం పెన్షన్ ఇచ్చాం... దాంతో వృద్ధులను చూసుకోవడానికి వారి పిల్లలు సిద్ధంగా ఉన్నారు. అన్ని సంస్కృతుల కంటే మన సంస్కృతి ఎక్సట్రార్డినరీ. కుటుంబ వ్యవస్థ వల్ల భద్రత చాలా పర్ఫెక్ట్ గా ఉంటుంది. ఇటువంటి పటిష్టమైన వ్యవస్థ మన భారతదేశానికి మాత్రమే ఉంది.ఆధార్ వంటి వ్యవస్థ ఎక్కడా లేదు. భారత్ కు ఇదొక అద్వాంటేజి. ప్రతి ఒక్క వ్యక్తిని ఆధార్ ద్వారా గుర్తించవచ్చు. గతంలో నేను ఏమేం చెప్పానో అవన్నీ ఇప్పుడు అమలులో ఉన్నాయి. ఇప్పుడు విజన్ డాక్యుమెంట్-2047ని తీసుకువస్తున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే ఏపీ లక్ష్యం. 2047 నాటికి తలసరి ఆదాయం 42 వేల డాలర్లకు చేరాలి. ఈ లక్ష్యాలను సాకారం చేసేందుకు ప్రజలను భాగస్వామ్యం చేసుకుని ముందుకు వెళుతున్నాం" అని వివరించారు.

రేవంత్ రెడ్డి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పోస్టర్‌ను

విడుదల చేయడంపై బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్ : తెలంగాణలో ఇచ్చిన మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ గతంలో హర్యానా, మహారాష్ట్రలలోనూ ఎన్నికలకు వెళ్లి ఓటమి చవి చూసిందని, ఇప్పుడు ఢిల్లీలోనూ ఆ పార్టీకి ఓటమి తప్పదని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ హామీల ప్రచార పోస్టర్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పోస్టర్ విడుదలపై బండి సంజయ్ స్పందించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలే ఆ పార్టీ ఓటమికి టిక్కెట్ అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చిందని, వాటిని అమలు చేయలేదన్నారు. ఆ హామీలను చూపిస్తూ హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలకు వెళ్లి ఓడిపోయారని విమర్శించారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డి ఇచ్చిన ఘనమైన హామీలు తెలంగాణలో ఇచ్చిన హామీల మాదిరిగా విఫలం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ బూటకపు ప్రచారాలు, బూటకపు హామీలతో ఢిల్లీ తప్పుదోవ పట్టదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల రూపంలో మరో ఓటమి ఎదురు చూస్తోందన్నారు.

7 గంటల పాటు ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ

మొదటి పేజి తరువాయి

కంపెనీకి కేబినెట్ అనుమతి కూడా లేకుండానే రూ. 45 కోట్లు బ్రిటన్ పౌండ్ల రూపంలో చెల్లించడంపై కేటీఆర్ ను అధికారులు ప్రశ్నించారు. నగదు బదిలీపై ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేసు రెండో సీజన్ కు సంబంధించి హెచ్ఎండీఏను ఎందుకు పార్ట్ నర్ గా చేశారని ప్రశ్నించారు. తొలి సీజన్ లో ఉన్న ఏస్ నెక్స్ట్ ఎందుకు తప్పుకుందని అడిగారు. హెచ్ఎండీఏ నుంచి నిధుల బదలాయింపుపైనే ఎక్కువగా ఆయనను ప్రశ్నించారు. నిధుల బదలాయింపులో ఫెమా నిబంధనలను ఎందుకు ఉల్లంఘించారని ప్రశ్నించినట్టు సమాచారం. ఈడీ విచారణ అనంతరం ఆయనను అరెస్ట్ చేస్తారనే ఉత్కంఠ నెలకొన్నప్పటికీ... ఆయనను ఈడీ అధికారులు ఇంటికి పంపిస్తున్నారు. విచారణ పూర్తయిన తర్వాత కొన్ని ఫార్మాలిటీస్ ఉంటాయి. విచారణలో ఇచ్చిన స్టేట్‌మెంట్లకు సంబంధించి ఆయన సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత కేటీఆర్ ఈడీ కార్యాలయం నుంచి బయటకు వస్తారు. మరోవైపు, కేటీఆర్ రాక కోసం ఈడీ పరిసర ప్రాంతాల్లోకి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకున్నాయి. పోలీసులు కూడా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

భారీగా అనర్హులు...పెన్షన్ కట్

మొదటి పేజి తరువాయి

ఇది రాండం చెకప్ గా సాగిన సర్వేగా ఉంది. అయితే ఈ సర్వేలోనే భారీగా అనర్హులు ఉన్నట్లుగా తేలింది. అందులో ఎక్కువ శాతం కేసులు వికలాంగుల కోటాలోనే అని కూడా సర్వే నివేదికలో తేలింది అని అంటున్నారు. దాంతో ప్రభుత్వం ఇపుడు పూర్తి స్థాయి సర్వేను నిర్వహించాలని డిసైడ్ అయింది అని అంటున్నారు. ఇక ఈ సర్వే నివేదికను చూస్తే కనుక తక్కువ మోతాదులో వికలాంగత్వం ఉన్నా కూడా ఎక్కువగా ఉన్నట్లుగా రాయించుకుని పెన్షన్లు పొందుతున్నారని అంటున్నారు. %శాశ్రీంశీ =ఘఎ% – మనవడుకి కేసీఆర్ గైడెన్స్... వీడియో హల్ చల్! ఇక ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్లు నాలుగు వేలుగా ఇస్తోంది. అదే సమయంలో వికలాంగులకు ఆరు వేలు నెలకు చెల్లిస్తోంది. దీర్ఘ కాల వ్యాధిగ్రస్తులకు అయి మంచాన పట్టిన వారికి నెలకు పదిహేను వేల రూపాయలు ఇస్తున్నారు. అంతే కాదు పక్షవాతంతో బాధపడేవారికి పదివేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నారు. దాంతో ఈ పెన్షన్లలో బాగా భోగస్ లెక్కలు ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో అసలు లెక్కను తేల్చే పనిలో ప్రభుత్వం పడింది. దీని కోసం ప్రత్యేక సర్వేతో ప్రత్యేక వైద్య బృందాలను కూడా రంగంలోకి దించుతున్నారు. అంతే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఈసారి చాలా పకడ్బందీగా సర్వే జరుగుతుందని అంటున్నారు. ఆరు దశలుగా ఈ వికలాంగుల పెన్షన్ లబ్ధిదారులకు వైద్య పరీక్షలు జరిపి అందులో అనర్హులు ఉంటే తొలగించాలని ప్రభుత్వం గట్టిగానే ఉంది. ఇక్కడ మరో విషయం కూడా ఉంది. చాలా మంది ఏపీలో ఉండకుండానే పెన్షన్ తీసుకుంటున్నారు. వారు ఇతర రాష్ట్రాలలో ఉన్నారు. అంతే కాదు ఇతర దేశాలలో కూడా ఉన్నారు. దాంతో వారిని గుర్తించి పెన్షన్ కట్ చేయాలని కూడా చూస్తున్నారు. మొత్తానికి కొత్తగా పెన్షన్ కోసం అర్హులు చాలా మంది ఉన్నారు. ముందు అనర్హులను బయటకు తీస్తే అర్హులకు అవకాశం ఉంటుందని అంటున్నారు. పెద్ద ఎత్తున ఫిర్యాదులు కూడా ఈ విషయంలో రావడంతో సీరియస్ గానే ఈ ప్రక్రియ సాగుతుందని అంటున్నారు.ం

యంగ్ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి

రూ.25 లక్షల చెక్ అందించిన సీఎం చంద్రబాబు



అమరావతి : ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో తన ఆల్ రౌండ్ నైపుణ్యంతో అదరగొట్టిన ఆంధ్రా క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి నేడు సీఎం చంద్రబాబును కలిశాడు. తండ్రి ముత్యాలరెడ్డితో కలిసి నితీశ్ నేడు ఉండవల్లి వచ్చాడు. చంద్రబాబు చేతుల మీదుగా రూ.25 లక్షల చెక్ అందుకున్నాడు. ఆస్ట్రేలియా టూర్లో నితీశ్ కుమార్ రెడ్డి వీరోచితంగా ఆడి సెంచరీ నమోదు చేయడం తెలిసిందే. దాంతో ఆంధ్రా క్రికెట్ సంఘం (ఏసీఏ) అతడికి రూ.25 లక్షల నజరానా ప్రకటించింది. ఏసీఏ అధ్యక్షుడు, టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నేడు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆ నజరానా చెక్ ను నితీశ్ కుమార్ రెడ్డికి అందించారు. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. "విశేష ప్రతిభావంతుడైన యువ క్రికెటర్ మన నితీశ్ కుమార్ రెడ్డిని నేడు కలిశాను. తెలుగు సమాజం నుంచి వెలుగులు విరజిమ్ముతున్న నికార్సయిన ధ్రువతార నితీశ్. తన ఆట ద్వారా ప్రపంచ వేదికపై భారత్ కు గర్వకారణంలా నిలిచాడు. నితీశ్ కెరీర్ ను తీర్చిదిద్దడంలో మద్దతుగా నిలుస్తున్న అతడి తల్లిదండ్రులను అభినందించాను. రాబోయే సంవత్సరాల్లో మరిన్ని సెంచరీలు సాధించాలని, మరింత విజయపంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. అంతేకాదు, నితీశ్ తనను కలిసిన ఫొటోలు కూడా పంచుకున్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమకు

కేంద్రం శుభవార్త... భారీ ప్యాకేజీకి ఆమోదం

అమరావతి : విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యువకుల స్వచ్ఛభారత్

చొప్పదండి,(జనం రిపోర్టర్):స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వెటర్నరీ హాస్పిటల్ పరిసరాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని వెటర్నరీ డాక్టర్ శశికాంత్,అసిస్టెంట్ వెటర్నరీ డాక్టర్ రాము వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.అనంతరం నవతరం యూత్ సభ్యులు స్వచ్ఛభారత్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ చల్లా అనూష్, జిట్ట కుమార్,తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మహిళా అధ్యక్షురాలుగా అవకాశం
-నియామక కమిటీకి రుణపడి ఉంటా కర్ర సత్య ప్రసన్న

కరీంనగర్,(జనం రిపోర్టర్):రెండవ సారి కర్ర సత్యప్రసన్న రెడ్డి ని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా హైదరాబాద్ గాంధీ భవన్ లో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు నియమించి నియామకపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా జిల్లా నాయకులు పాల్గొన్నారు. సత్యప్రసన్న మాట్లాడుతూ....నా నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి,కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అదేవిధంగా మహిళా కాంగ్రెస్ బలోపేతానికి మరినైహ కృషి చేస్తానని సత్య ప్రసన్న అన్నారు.

ఈరోజు నుంచి సామాన్య
ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సంఫరా.....
పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లలో మాత్రమే సరఫరా చేయాలి...
జిల్లాలోని 6 ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చు...
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...

రామగుండం(జనం రిపోర్టర్): రామగుండం:జనవరి 16.ఈరోజు నుంచి సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలే జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో, జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గురువారం జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు, జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీ రాంపూర్, మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి, ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి, మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెల లో 1150, శ్రీరాంపూర్ లో 1100, పాలకుర్తి లో 2500, అంతర్గాం లో 1000, రామగుండంలో 2600, మంథని లో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరి లో 2200 మాత్రమే విక్రయించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే సంబంధిత ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, ఇతర జిల్లాల ట్రాక్టర్లు వినియోగించేందుకు వీలు లేదని అన్నారు.

కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోండిలా.. అర్హతలు ఇవే..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్):రాష్ట్రంలోని లక్షలాది ప్రజలు ఎప్పటి నుంచో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. వారందరికీ ప్రభుత్వ శుభవార్త చెప్పింది. ఈ నెల 26 అంటే, గణతంత్ర దినోత్సవం రోజు నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు జారీ కానున్నాయి.అయితే, తెలంగాణలో ఇటీవలె కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గ దర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. ఇక్కడ కొన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలిద్దాం..ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శిస్తారు. లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు.దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత.. కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తారు.మీసేవా సర్వీస్ ఫారమ్‌లపై క్లిక్ చేస్తే.. అక్కడ వివిధ విభాగాల ఫారంలు కనిపిస్తాయి. అప్పుడు పౌర సరఫరాల శాఖ ఎంపికపై క్లిక్ చేయాలి.మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులకు అనుగుణంగా కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది.ఆహార భద్రత కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు.దరఖాస్తుదారు పేరు, వయస్సు, లింగం, తండ్రి, పేరు, చిరునామా వివరాలతో సహా.. మొబైల్ నంబర్, అవసరమైన అన్ని సమాచారాన్ని దరఖాస్తు ఫారమ్‌లో పూరించాలి. అర్హత వివరాలు, జిల్లా, ప్రాంతం, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబం ఆదాయం మొదలైన వివరాలు నమోదు చేయాలి.మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు.ఆహార భద్రతా కార్డ్ కోసం దరఖాస్తు ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత.. ప్రింట్ అవుట్ తీసుకోవాలి.రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. ముందుగా దరఖాస్తు ఫారమ్ నింపాలని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. దరఖాస్తు ఫారం మీసేవా కేంద్రంలో లేదా మీసేవా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని అంటున్నారు.అన్ని పత్రాలను జతచేసి, దరఖాస్తు ఫారమ్‌ను నిర్ణీత రుసుముతో మీసేవా కేంద్రంలో సమర్పించాలి. అక్నాలెడ్జ్ స్లిప్ తీసుకోవడం మర్చిపోవద్దు. దరఖాస్తు చేయడానికి.. నివాస రుజువు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం ఉంటుందని అధికారులు ప్రాథమికంగా చెప్పారు. దీంట్లో ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేసే అవకాశం కూడా ఉంది.

నవాబుపేట్ మండల కేంద్రంలో
ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరియు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్కు ,పాలాభిషేకం చేసిన వికారాబాద్ జిల్లా కార్యదర్శి సార జగన్ నవాబుపేట్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు చింతశ్రీకాంత్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్):భారతీయ జనతా పార్టీ నవాబుపేట 14 మరియు 15వ బూత్ అధ్యక్షులు చింత శ్రీకాంత్, వీర వసంత్ ల ఆధ్వర్యంలో నిన్న నిజామాబాద్ లోని జాతీయ పసుపు బోర్డు ఆవిష్కరణ చేసిన సందర్భంగా నవాబుపేట్ గ్రామంలో రైతులతో కలిసి మన ప్రియతమ ప్రధాని మంత్రి నరేంద్రమోడీ మరియు పసుపుబోర్డు ఏర్పాటు కోసం నిరంతరం శ్రమించి సాధించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సార జగన్ మాట్లాడుతూ మన ప్రధానమంత్రి దేశం కోసం 18 గంటల సమయం కేటాయిస్తే దానిలో రైతుల కోసం ప్రత్యేకంగా మూడు గంటలు పనిచేస్తూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే విధంగా రైతులకు అవసరమయ్యే పనులను ఒక్కొక్కటిగా చేస్తూ ముందుకెళ్లడం మనదేశానికి గర్వకారణమని కొనియాడారు.రైతులకు ఎరువుల విషయంలో సబ్సిడీ పెంచి రైతులకు భారం తగ్గించారన్నారు.అలాగే పీఎం కిసాన్ సమ్మన్ నిధి ద్వారా సంవత్సరానికి 6000 ఇచ్చేది 10000 కు పెంచారన్నారు.ఇప్పుడు మళ్ళీ పసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేసి పసుపు రైతులకు అండగా నిలిచారు.ఇలా చెప్పుకుంటు పోతే జై జవాన్ జై కిసాన్ నినాదానికి పూర్తి న్యాయం చేస్తూంది మాత్రం ఒక్క బీజేపీ మాత్రమే అని కొనియాడారు.ఈ కార్యక్రమానికి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి , ఎత్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి , మండల సోషల్ మీడియా కన్వీనర్ శివ ప్రభు, పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు, లక్ష్మణ్,వేణుగోపాల్,రాంరెడ్డి,సాయికుమార్, మహేందర్ రెడ్డి, అలాగే రైతులు న్యాలం ప్రకాశం,చింత బుచ్చయ్య, అనంత్ రెడ్డి,బుచ్చిరెడ్డి,నరసింహ రెడ్డి, యాదవ రెడ్డి, పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం...!!
శంకర్ పల్లి పట్టణ కేంద్రంలోని బీడీఎల్ చౌరస్తా దగ్గర 32 కోట్ల నిధులతో నీటి సరఫరా అభివృద్ధి పథకం పనులకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎంపీ కొండావిశ్వేశ్వర్ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: శంకర్పల్లి (జనం రిపోర్టర్): శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని పీరియల్ చౌరస్తా దగ్గర 32 కోట్ల నిధులతో నీటి సరఫరా అభివృద్ధి పథకాన్ని పనులకు శంకుస్థాపన చేవెళ్ల ఎంపీ

కొండ విశ్వేశ్వర్ రెడ్డి మరియుచేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి , ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ భూముల పరిరక్షణకు రీ సర్వే

రేపల్లె (జనం రిపోర్టర్): ప్రభుత్వ, ప్రైవేట్ భూముల పరిరక్షణకు ప్రభుత్వం రీ సర్వే ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఉప్పూడి గ్రామంలో గురువారం భూముల రి సర్వే పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి సర్వే ప్రారంభమవుతుందని రైతులు తమ భూములకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం ఉప్పూడి ఎంపీటీసీ అల్లంశెట్టి సతీష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రీ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామంలో ప్రతి రైతుకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంతోపాటు ప్రైవేటు వ్యక్తుల భూములపై ఉన్న వివాదాలను సత్వరం పరిష్కరించే దిశగా ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించింది అన్నారు. ఉప్పూడి - రేపల్లె జిల్లా పరిషత్ రోడ్డు, శ్మశానవాటికలు, ఎండోమెంట్ చెరువు, కాల్వలు, దొంకలు, ప్రభుత్వ స్థలాలను రీ సర్వే చేస్తారని తెలిపారు. భూ యజమానులు వారి యొక్క భూమి డ్యాక్యుమెంట్స్ జిరాక్స్ కాపీలను శుక్రవారం నుంచి పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని ఎంపీటీసీ తెలిపారు. డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలను ఇవ్వని వారి భూమిని సర్వే చేయకుండా హోల్డులో పెడతారన్నారు. రీ సర్వేను ఉప్పూడి పంచాయతీ ప్రజలు ఉపయోగించుకోవాలని సతీష్ బాబు కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సీఎం సహాయానిధి చెక్కు పంపిణీ..

పొన్నూరు (జనం రిపోర్టర్):అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గురువారం లబ్ధిదారునికి కార్యాలయంలో పంపిణీ చేశారు.పెదకాకాని మండలం ఆగతావరప్పాడు గ్రామానికి చెందిన బొంత. నాగేశ్వరరావుకు రూ. 22,896చెక్కును ఆయన అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ను సహాయం కోసం అడిగితే, అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారనీ చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
-పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్

వరంగల్ (జనం రిపోర్టర్): ప్రభుత్వ భూములను పరిరక్షించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి కి ఎమ్మార్వో రాజేష్ కి కలిసి వినతి పత్రాన్ని అందించిన కోరిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ .ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం అనే వ్యక్తి ఎన్జీవోస్ కాలనీలో సర్వే నెంబర్ 111 లోని ప్రభుత్వ భూమి సుమారు 3 ఎకరాల నుండి 4 ఎకరాల ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని ఇంటితో పాటు కర్ర కోత మిల్లును ఏర్పాటు చేసుకుని చుట్టు పరారి గోడను నిర్మాణం చేసుకోవడం జరిగిందని ఆక్రమానికి గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి ప్రభుత్వం సాధింనం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా మల్లంపల్లి రోడ్డులో ఆక్రమంగా నిర్మించిన సత్యం ఫంక్షన్ హాల్, ఖానాపూర్ రోడ్డులో ఆక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించిన ఫంక్షన్ హాల్ స్థలాలపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములుగా గుర్తించి ఆక్రమానికి గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు..

దైవం, దెయ్యం అనేవి మానవుని కల్పితాలు
నాస్తిక సమాజం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

(వనపర్తి ప్రతినిధి) అమరచింత(జనం రిపోర్టర్):నాస్తిక సమాజం 2025 నూతన క్యాలెండర్ ను వనపర్తి జిల్లా అధ్యక్షులు యాకోబు ఆధ్వర్యంలో గురువారం వామపక్ష పార్టీల నాయకులతో కలిసి జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో విడుదల చేశారు..ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు యాకోబు భాస్కర్ మాట్లాడుతూ ఈ దేశంలో అన్ని మతాలు ప్రజలను మూఢ నమ్మకాల్లో నెట్టివేస్తున్నాయని ఆరోపించారు. దైవం, దయ్యం అనే భ్రమలు కల్పించి ప్రజలను ప్రశ్నించే తత్వానికి దూరం చేస్తున్నారని అన్నారు. రాజ్యాధికారమే పరమావధిగా పాలకులు ప్రజల అసమానత లను అవకాశంగా మార్చుకొని రాజ్యాన్ని తమ చెప్పు చేతుల్లో పెట్టుకుంటున్నారని అన్నారు. భారతదేశంలో సనాతన ధర్మం పేరిట కొందరు ప్రజల్ని రెచ్చగొడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించేందుకు నాస్తికత్వం కృషి చేస్తుందన్నారు. హీహా పరలోకాలు ఉన్నాయని నమ్మడం మూర?త్వం ఇక్కడ పాపాలు చేస్తే పై లోకంలో అందుకు శిక్ష తప్పదని ప్రతి మతం ప్రజలను అందుకే చారువాక క్యాలెండర్ భిన్నమైన రీతిలో రూపొందించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో వామపక్ష నాయకులు కే. విజయ రాములు , కే రాజన్న, రాజు,ఎస్. రాజు , ఆర్. ఎన్. రమేష్, ఏ.బుచ్చన్న, ఎస్. భక్త రాజు ,ఎర్రన్న పాటు, శ్యాంసుందర్, ఎం. రఘు తదితరులు పాల్గొన్నారు.c

బాధితునికి అండగా ఉంటాం డాక్టర్ ఈ ఊరి గణేష్

రేపల్లె (జనం రిపోర్టర్):మండలంలోని కామరాజు గడ్డ నార్త్ పంచాయతీ సర్పంచ్ ఉయ్యూరు గంగాధర్ రావు కొద్ది రోజుల కిందట ప్రమాదవశాత్తు గాయపడి, ఆపరేషన్ చేసి ఉన్నారని తెలుసుకొని వారిని పరామర్శించేందుకు వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి గురువారం గాయపడిన వారిని పరామర్శించారు. అనారోగ్యంగా ఉన్నారని తెలు ఎద్దుకుని వారిని, వారి కుటుంబాని పరామర్శించి, అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించిన మన రేపల్లె నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి డాక్టర్ ఈవూరు గణేష్ , ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బొగ్రా శ్రీనివాస రావు , రేపల్లె మండల కన్వనర్(ఎంపీటీసీ సభ్యులు) మేదికొండ అనీల్ , చెరుకుపల్లి మండలం కన్వీనర్ దుండి వెంకటరమి రెడ్డి గారు, ఉయ్యూరు కిట్టయ్య మరియు పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

అర్హుల ఎంపిక సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి
పంచాయతీల్లో పథకాలకు అర్హుల జాబితా ప్రదర్శించాలి
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,(జనం రిపోర్టర్):ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల అమలుకు అర్హుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అర్హుల జాబితాను గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.గురువారం మానకొండూరు మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటించి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వేలను పరిశీలించారు.రైతు భరోసా సర్వే ఏ విధంగా చేస్తున్నారని ఏఈఓను, కొత్త రేషన్ కార్డు సర్వే గురించి గ్రామ కార్యదర్శిని పలు వివరాలు అడిగారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలకు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు ఎంపికైన అర్హుల జాబితాను గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామాలలో వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అధికారులకు స్పష్టం చేశారు. సాగుకు యోగ్యం లేని భూములను, వివిధ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం సేకరించిన భూములను, నాలా కన్వెన్షన్ చేసిన భూములు, లేఅవుట్ ఉన్న భూములు, మైనింగ్ జరుగుతున్న భూములు, పరిశ్రమలు ఏర్పాటు చేసిన భూములు వంటివి రైతు భరోసా నుండి తొలగించాలని స్పష్టం చేశారు.రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ పరిస్థితులను పరిశీలించి అర్హులకు మాత్రమే రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఉన్నారు.

రామకృష్ణ సేవా సమితి చొప్పదండి ఆధ్వర్యంలో అంతిమ సంస్కారానికి ఆర్థిక సాయం

చొప్పదండి,(జనం రిపోర్టర్):చొప్పదండి పట్టణ నిరుపేదల అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న దాతలను రామకృష్ణ సేవా సమితి సభ్యులు అభినందించారు.చొప్పదండి పట్టణంలో నివాసం ఉంటున్న జాగీరు రాజయ్య(70 సం.)అనారోగ్యంతో మృతి చెందగా వారు పేదవారైనందున వారి కుటుంబ సభ్యులు రాజయ్య అంత్యక్రియల ఆర్థిక సహాయం గురించి రామకృష్ణ సేవాసమితిని సంప్రదించారు.సేవా సమితి సభ్యులు,దాత బొల్లం ప్రవీణ్ (ప్రభుత్వ ఉపాధ్యాయులు) %ూ/శ% రాజబాబు స్పందించి అంత్యక్రియలకు 5000/- రూపాయలు సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య,కార్యదర్శి సిరిపురం గంగారం,సభ్యులు పడకంటి కృష్ణ (విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షులు)చేతుల మీదుగా కాంగ్రెస్ నాయకులు పెరుమళ్ళ గంగయ్య,ముద్దం తిరుపతి సమక్షంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.పట్టణ నిరుపేదల అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన బొల్లం ప్రవీణ్ కి,నిరుపేదల అంతిమ సంస్కారాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఇతర దాతలందరికీ పేరుపేరునా రామకృష్ణ సేవాసమితి తరుపున హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేయడం జరిగింది.

పట్టణ అధ్యక్షుడు శ్రావణ్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శోభ

చొప్పదండి,(జనం రిపోర్టర్):చొప్పదండి బిజెపి పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన చిల్ల శ్రావణ్ గారిని మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ గారు సన్మానంలి చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన చిల్ల శ్రావణ్ కుమార్ ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.కార్యక్రమంలో బోడిగే శోభ మాట్లాడుతూ..రానున్న కాలంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి అత్యధిక సీట్లు గెలిపించేందుకు కృషి చేయాలని అదే విధంగా కార్యకర్తలకు అండగా ఉండి చొప్పదండిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కొలిమికుంట ఎంపీటీసీ కోటేష్,ఎడవల్లి రాజారామ్, మంచికట్ల మల్లేష్,జిట్ట కుమార్, చల్లా అనూష్,తదితరులు పాల్గొనడం జరిగింది.

తిండి పెట్టక తల్లి నీ ఆర్టీసీ బస్టాండ్ లో వదిలేసిన కొడుకులు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పూడూర్ (జనం రిపోర్టర్):వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఉమ్మెత్తల గ్రామానికి చెందిన వృద్ధురాలిని బస్టాండ్ లో దయనీయ స్థితిలో చలి కు ఆకలితో వనికిపోతున్న ఓ తల్లిని ఆర్టీసీ సిబ్బంది కలిసి పోలీసులకు సమాచారం ఇచ్చిన నేపథ్యంలో పోలీసులు అనాధ ఆశ్రమంలో ఆ తల్లిని తరలించారు.

జిల్లాలో 9 మందికి ఏఎస్ఐ లకు ఎస్సైలుగా పదోన్నతి. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జనవరి 16 (జనం రిపోర్టర):జిల్లాలో 9 మంది ఏఎస్సైలుగా ఉన్నఅధికారులకు ఎస్సై లు గా పదోన్నతి రావడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు . ఇట్టి అధికారులు ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని జిల్లా ఎస్పీ కి రిపోర్ట్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్సైగా ప్రమోషన్ పొందిన అధికారులందరికి అభినందనలు, ప్రతి ఒక్కరు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారికీ సేవ చేస్తూ జిల్లాకు, పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకోని రావాలని తెలిపినారు.

తెలంగాణకు మద్దతు ఇవ్వండి...

సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి...

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కు, మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి...

రామగుండం (జనం రిపోర్టర):రామగుండం:జనవరి 16. సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కేంద్రం కూడా సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా, మంత్రి శ్రీధర్ బాబు బుధవారం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహాకాలు, ఇతర అంశాలను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయడం ఆవశ్యమన్నారు. ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సెమీ కండక్టర్ మిషన్ పురోగతిపై ఆయన అభినందనలు తెలిపారు. వచ్చే నెల 24న హైదరాబాద్ లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు.

నిరుపేద విద్యార్థికి అండగా విఎచ్ఆర్ ఫౌండేషన్...

రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 16. రామగుండం నియోజకవర్గం 14వ. డివిజన్ పరిధిలోని చైతన్యపురి కాలనీ కి చెందిన తప్పెట్ల సౌజన్య అనే విద్యార్థి తల్లి అయిన తప్పెట్ల కమల అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించారు, అలాగే గత కొంతకాలంగా సౌజన్య తండ్రి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో డయాలసిస్ చికిత్సను పొందుతున్నాడు, పీజీ విద్యను పూర్తి చేసిన సౌజన్య న్యాయవాద ప్రవేశ పరీక్ష రాసి ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సంపాదించింది, కానీ ఆ విద్యార్థి కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో అనారోగ్యంతో మంచన పడ్డ తండ్రి, పరిస్థితి చూసి, కోలాట కళాబృందంలో ప్రదర్శనలు ఇస్తూ, వచ్చిన మొత్తంతో ఎంతో కష్టపడి చదివి లాసెట్ లో మంచి ర్యాంకు సంపాదించింది, సీటు పొందిన కూడా కళాశాలకు వెళ్ళి జాయిన్ అవ్వలేక పోయింది, ఇటీవల తన తల్లి అర్ధాంతరంగా అనారోగ్య రీత్యా మరణించింది , అదేవిదంగా సరిగా నడవ లేని స్థితిలో ఉన్న తమ్ముడు ఇలా కుటుంబంలోని ప్రతి ఒక్కరి పరిస్థితి దయనీయంగా మారింది.ప్రస్తుతం ఆ కుటుంబ పెద్ద అనారోగ్యంతో మంచాన పడడం పోషించే తల్లి అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించడంతో, ఇద్దరు చిన్నారులు అనాధలుగా మిగిలారు, కోలాట కళాబృందం సభ్యులు వి ఎచ్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డి కి ఆ కుటుంబ పరిస్థితిని వివరించగానే వెంటనే స్పందించి, సౌజన్య తల్లి పెద్దకర్మకు 50 కిలోల బియ్యం తో ఆర్థిక సాయం వెంటనే అందించాలని, అలాగే ఆ చిన్నారి కి భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చిన ముందుండాలని, ఫౌండేషన్ సభ్యులకు తెలిపారు, వారి ఆదేశంతో వి ఎచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, వారికిబియ్యాన్ని,7000రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు,బి ఆర్ ఎస్ నాయకులు, కోలాట కళాబృందం కళాకారులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ -

2025 ని ఆవిష్కరించిన శింగనమల సీఐ మరియు నార్పల ఎస్సై



నార్పల(జనం రిపోర్టర్): మండల కేంద్రంలో గల పోలీసు కార్యాలయంలో జనం న్యూస్ కి చెందిన నూతన సంవత్సరం - 2025 క్యాలెండర్ ని శింగనమల సీఐ కౌలుట్లయ్య మరియు నార్పల ఎస్సై సాగర్ ఆవిష్కరింప చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తుదారుల సర్వే ప్రక్రియ ఉత్తమమైన పరిశీలన....



రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 16. ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తుదారుల సర్వే ప్రక్రియ ఉత్తమమైన పరిశీలన చేయడంతో పాటు కొత్త ఆహార భద్రతా కార్డుల జారీ కై క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న పరిశీలన తీరును పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ పరిశీలించారు. నగర పాలక సంస్థ అధికారులతో కలిసి గురువారం 38వ. డివిజన్ ఇందిరా నగర్ లో పర్యటించారు. క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 21 , 22 , 23 తేదీలలో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని యాభై డివిజన్ లలో నిర్వహి%శ%చనున్న వార్డు సభల్లో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించి, ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు , రెవెన్యూ సూపరింటెండెంట్ ఆంజనేయులు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సత్యం పై అనుచిత వ్యాఖ్యలు చేసే అర్హత మీకు లేదు

చొప్పదండి,(జనం రిపోర్టర్):చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు చేసిన సహించేది లేదని చొప్పదండి క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేయబడిన సమావేశంలో చొప్పదండి మండల పట్టణ స్థాయి కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం రోజున పట్టణంలోని క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంఎల్ఏ సుంకే రవిశంకర్ పై చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులతో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సమావేశంలో వారు మాట్లాడుతూ.. విద్యావంతుడు, ప్రజల మన్ననలు పొంది గెలిచినవాడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని విమర్శించే స్థాయి నీది కాదని,ఐదు సంవత్సరాలు అధికారం లో వుండి చొప్పదండి అభివృద్ధి కి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయని నువ్వు మాట్లాడుతున్నావా అని అన్నారు. 10సంవత్సరాలు అధికారం లో వుండి రామడుగు బ్రిడ్జి నిర్మాణం గురించి పట్టించుకోలేదు.కానీ మా ఎమ్మెల్యే అక్కడి రైతులతో మాట్లాడి మూడే మూడు రోజులలో బ్రిడ్జి రాకపోకలు సాగేలా చేసి నాలుగు మండలాల ప్రజల కష్టాలను నెరవేర్చిన గొప్ప నాయకుడన్నారు.నీతి నిజాయితీలకు మారు పేరు మా సత్యం అన్న, నీలా ప్రతి పనిలో కమిషన్ తీసుకునే వాడు కాదని, పేదలకు కొరకు ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు ఇవ్వడానికి కూడా కమిషన్ తీసుకున్న నువ్వు కూడా స్థాయి గురించి మాట్లాడుతుంటే నవ్వస్తుందన్నారు.ఇంకోసారి మేడిపల్లి సత్యం గురించి మాట్లాడితే ఊరుకోబోమని,నీ స్థాయి మరచి పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే నిన్ను వదిలేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, మునిగల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, వొళ్లల కృష్ణహరి, మావురపు రాములు,తోడేటి డేవిడ్ మార్కెట్ డైరెక్టర్స్ పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి,నల్లాల అఖిల్, కొట్టే చంద్రయ్య, దూస కైలాస పతి, కనుమల్ల రాజశేఖర్,గంగారాం,విద్యాసాగర్, పెద్ది శ్రీనివాస్,జహంగీర్, చిల్ల శంకర్, నూనె చందు, కళ్యాణపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కస్తూరిబా కాలేజ్ ప్రారంభోత్సవం ఎప్పుడు??

నార్పల (జనం రిపోర్టర్):నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ గురువారం నాడు నార్పల మండల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నార్పల మండల నాయకులు కస్తూరిబా కాలేజ్ నిర్మాణం పూర్తయి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోలేదని ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నిరుపేదలైనటువంటి ఆడపిల్లలు ఉన్నతమైనటువంటి చదువులు చదువుకోవాలని గత ప్రభుత్వం కస్తూరిబాయ్ కాలేజ్ నిర్మించడం జరిగింది. కాలేజ్ నిర్మాణం పూర్తయి నాలుగు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఓపెన్ చేయకపోవడం విద్దూరంగా ఉందని నార్పల సిపిఐ నాయకులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అలాగే ఎంపీడీవో ఆఫీస్ నుండి నార్పల క్రాసింగ్ వరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, కూతలేరు బ్రిడ్జి దగ్గర సైడ్ కాలవకు కాలువలు తీసి నెలల గడుస్తున్న ఇంతవరకు నిర్మాణ చేపట్టకపోవడం విద్దూరంగా ఉందని, నిత్యం ప్రజానీకం తిరిగే కూతలేరు బ్రిడ్జి దగ్గర కాలువను వెంటనే నిర్మాణం చేపట్టాలని సిపిఐ నాయకులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర సహాయ కార్యదర్శి రమేష్ సూరి తదితరులు పాల్గొన్నారు

13 మంది ఏఎస్ఐ లకు, ఎస్ఐలుగా పదోన్నతి.....

పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది....

పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....





రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 16. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ, ఎస్ఐ గా పదోన్నతి పొందిన 13 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాను అలకరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో,అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా, శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏ సి పి ప్రతాప్, సుందర్ రావు , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

ప్రైవేట్ సంస్థలు నమ్మి మోసపోకండి ఎల్ఐసి ని ఆదరించండి

బ్రాంచి చీఫ్ మేనేజర్ ఎం. సురేష్ కుమార్

ఆత్మకూర్ (జనం రిపోర్టర):జిల్లా ప్రతినిధి) భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ జీవిత బీమా జీవిత బీమాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని. జీవిత బీమా సంస్థ మహబూబ్ నగర్ చీఫ్ బ్రాంచ్ మేనేజర్ ఎం సురేష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయంలో జరిగిన ఏజెంట్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 20న జీవిత బీమా జాతీయకరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 70 వసంతాల సందర్భంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన బాధ్యత గల సమస్త (ఎల్ఐసి) జీవిత బీమా సంస్థ ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు. జీవిత బీమా సంస్థలో పెట్టుబడులు పెట్టిన పాలసీలు పొందిన. ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని. ప్రైవేటు సంస్థలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆయన సూచించారు. 70 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కొనసాగుతూ. దేశవ్యాప్తంగా 40 కోట్ల బీమా పాలసీలు పొందిన సంస్థగా 53 లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న సంస్థగా 14 లక్షల మంది ఏజెంట్లతో 1, లక్ష మంది ఉద్యోగులతో కలిగి ఉన్న సమస్త జీవిత బీమా సంస్థ ఒక్కటేనని తెలిపారు. ఇలాంటి సంస్థను రక్షించుకోవాలని తద్వారా దేశం ఆర్థిక అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. యూనియన్ నాయకులు రాజేశ్వర్ కరుణాకర్ గౌడ్ లు మాట్లాడుతూ నూతన వ్యాపారాన్ని ఎజెంట్ మిత్రులు అత్యధికంగా చేసి స్వాతంత్ర భారత వానికి ఆర్థికంగా చేయూత నివ్వాలనే సంకల్పంతో యూనియన్ తో పాటు ఏజెంట్ల మిత్రులు సమిష్టిగా భాగ్యస్వామ్యం వహించి వారి యొక్క ఆర్థిక సామాజిక సేవతోపాటు ఆర్థిక పరిస్థితినిపెంపొందించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎం సురేష్ కుమార్ ఆత్మకూర్ శాటిలైట్ ఎస్ ఓ పి వి ఎస్ సుబ్రహ్మణ్యం యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు రాజేశ్వర్ డివిజన్ కార్యదర్శి కర్ణాకర్ గౌడ్ ఏ ఏ ఓ కె సి రఘుకుమార్ అభివృద్ధి అధికారులు. శివకుమార్ నవీన్ కుమార్ గౌడ్ ఎల్ఐసి అసోసియేట్ ఆర్ వీరేశలింగం ఏజెంట్లు కే గోపాల్ శెట్టి ఎం రఘునాథ్ సి శ్రీనివాసులు కట్ట చంద్రశేఖర్ లియాఫీ అధ్యక్షులు ఖాజా మైనుద్దీన్ శివరాజు వెంకటయ్య మల్లేష్ రమేష్ శ్రీనివాస్ గౌడ్ శ్రీరామ్ నారాయణ మహేష్ ఈదన్న బాలరాజు శ్రీను సి తిరుమలేష్ ఆఫీస్ సిబ్బంది మహమూద్ యాసిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నార్పల లో ఇజితిమా ఏర్పాట్లను

పరిశీలించిన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

నార్పల(జనం రిపోర్టర):నార్పల,మండల కేంద్రంలోని క్రాసింగ్ వద్ద ఈనెల 18, 19 తేదీలలో జరుగబోయే ఇజితిమా ఏర్పాట్లను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల పరిశీలనకు విచ్చేసిన ఎమ్మెల్యే కి ముస్లిం మత పెద్దలు పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఇజితిమా ను ఉద్దేశించి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మీడియాతో మాట్లాడుతూ నార్పల క్రాసింగ్ లో ఈనెల 18 మరియు 19 తేదీలలో జరుగుతున్న ఇజితిమా ఏర్పాట్లను పరిశీలించడానికి తాను వచ్చానని, ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా దాదాపుగా ముప్పై నుంచి నలభై వేలమంది హాజరవ్వచ్చని తెలిపారు. దాదాపు 12 సంవత్సరముల తర్వాత జరుగుతున్నటువంటి ఇజితిమా కార్యక్రమానికి ఎంతోమంది ముస్లిం మతపెద్దలు హాజరై ముస్లింలకు బోధనలను తెలియజేస్తారన్నారు.ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతున్నందువలన పోలీసు భద్రతను పటిష్టంగా ఉండేలా చేస్తామని, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, బాత్రూం సౌకర్యాలు తదితర సౌకర్యాలలో ఎటువంటి సమస్య రాకుండా ప్రభుత్వం వైపు నుంచి ఏ సహాయాన్ని అయినా పొందవచ్చు అని తెలిపారు. ఈ ప్రోగ్రాం లో 19వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ఉచిత సామూహిక వివాహాలు జరుగుతాయని వెల్లడించారు. అదేవిధంగా ఇంత పెద్ద ఎత్తున జరగబోయే ఈ ప్రోగ్రాం జరుపుకోవడం కోసం 18 ఎకరాల స్థలం ఇచ్చిన ఆకుల విజయ్ కుమార్ అలియాస్ బాబు ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ అలియాస్ బాబు, ఆకుల ప్రసాద్, ఆకుల కిషోర్, సాలెహ, ఇస్మాయిల్, ఇక్బాల్, మస్తాన్, బాలనాగి నరేష్, కొత్తమిద్ది నాగభూషణ, ముస్లిం మత పెద్దలు, ఆయా రంగాలకు చెందిన ప్రభుత్వ అధికారులు, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దళారి వ్యవస్థ లేకుండ అర్హులయిన ప్రతి నిరుపేద కుటుంబాలకు,

రేషన్ కార్డ్ మంజూరు చేయించడమే మా బాధ్యత....

32 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెంటం ఉదయ్ రాజ్....

రామగుండం(జనం రిపోర్టర):రామగుండం:జనవరి 16. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి

నుండి ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డులు లేక అరుహులైన కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ, నేటి నుండి కొత్త రేషన్ కార్డుల మంజూరు విషయం లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది.ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వం లో మన 32వ. డివిజన్ కి సంబంధించి అర్హులైన ప్రతి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక దోపిడి, దళారీ వ్యవస్థ లేకుండా కుల , మత , రాజకీయాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ఇట్టి రేషన్ కార్డులు ఇప్పివడం జరుగుతుందని తెలిపారు.కొత్త రేషన్ కార్డుల మంజూరు నిమిత్తం ఎవరు

మిమల్ని నమ్మించి డబ్బులు అడిగినా (లంచం) కూడా మాకు సమాచారం ఇవ్వగలరని కోరారు. అర్హులమైనప్పటికీ మాకు రేషన్ కార్డు లేదు అనే వారు మీ ప్రాంతం లో ఉన్నట్టు ఐతే వారికి ఈ సమాచారం అందించగలరని మెంటం ఉదయ్ రాజ్ తెలిపారు.

నేడు మూడు మండలాలకు విద్యుత్ సరఫరా అంతరాయం

రాజమొమ్మంగి(జనం రిపోర్టర్)::అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని శుక్రవారం ఉదయం 8 30 గంటల నుండి1 30 గంటల వరకు నేషనల్ హైవే రోడ్ల విస్తరణ పనుల్లో భాగంగా 33కేవీ విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న నిమిత్తం మూడు మండలాలైన వై రామవరం,అడ్డతీగల,రాజమొమ్మంగి మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ట్రాన్స్ కో అధికారి తానేటి గాబ్రియేల్ కోరారు

టెంపో అదుపుతప్పి ఇరువురు మృతి పలువురికి గాయాలు

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా

ప్రత్తిపాడు(జనం రిపోర్టర్):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంప్రత్తిపాడు మండలం ఒమ్మంగి వద్ద రోడ్డు ప్రమాదములో మృతుల కుటుంబాలకు, బాధిత కుటుంబాలకు, క్షతగాత్రులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఎమ్మెల్యే సత్య ప్రభరాజా ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గోపాల చెరువు వద్ద 20 మందితో ప్రయాణిస్తున్న టెంపో వాహనం అదుపుతప్పడంతో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన లో మరో

12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా పరామర్శించారు. కాకినాడకు చెందిన 20 మంది టెంపో వాహనంలో దారపల్లిలో జలపాతం వీక్షించడానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.ప్రమాద విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే హుటాహుటిన ప్రత్తిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు.క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆస్పత్రి వద్ద పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే కోరారు. ఘటన జరగడం దురదృష్టకరమని.ఇలాంటివి పునరావృతం కాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని క్షతగాత్రులకు, బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

కొండాపురం గ్రామంలో విద్యుత్ అధికారుల పాలంబాట

వరంగల్:(జనం రిపోర్టర్): నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించి గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. కొండాపురం గ్రామంలో రైతులు లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఏమ్మెల్యే విద్యుత్ అధికారులను గ్రామానికి పంపించి రైతుల సమస్యలను పరిష్కరించాలని చెప్పగా విద్యుత్ అధికారులు ఏడిఈ లక్ష్మయ్య,డిఈ తిరుపతి,ఏఈ హరిబాబు గ్రామంలోనీ రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు రైతులు గ్రామంలో నెలకొన్న లోవోల్టేజ్,లూజ్ వైరింగ్,కొత్త విద్యుత్ కనెక్షన్స్,అధిక సామర్థ్యం కలిగిన ట్రాన్స్ఫార్మర్స్

అందించి నాణ్యమైన విద్యుత్ ను అందించాలని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు గ్రామంలో ఉన్న సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని అలాగే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నూతనంగా నిర్మించబోయే సబ్ స్టేషన్ పనులు త్వరలోనే ప్రారంభం చేస్తామని అధికారులు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి,గ్రామపార్టి అధ్యక్షులు కొండ నారాయణ,మాజీ ఎంపిటిసి జిల్లా మునీందర్,డ్యాగల కృష్ణ,కొండాపురం యువజన నాయకులు భైరబోయిన సురేష్,గుళ్ళపల్లి అశోక్,కల్లి వెంకటేశ్వర్లు, ఎండి పాషా, ఈసం సుమన్,లైన్ ఇన్స్పెక్టర్ సాగర్,ఏఎల్ఏం రమేష్ విద్యుత్ సిబ్బంది శ్రీనివాస్,గణేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కి స్థలం కేటించాలని తహశీల్దార్ కి వినతి పత్రం

మడకశిర (జనం రిపోర్టర్):రోళ్ళ మండల పరిధిలోని గుడ్డుగురికి గ్రామం పంచాయితీ జి యన్ పాళ్యం గ్రామంలో ఎస్సీ కాలనీ దగ్గర డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట చేయడానికి స్థలం మంజురు చేయించాలని రోళ్ళ మండలం తహశీల్దార్ షేక్షావాలికి మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి,రాఘవేంద్ర ,బసవరాజు, సుకేష్ సదాశివ,రంగనాథ్ మరియు గ్రామస్తులు తదితరులు కలసి వినత పత్రం అందజేశారు

సీ.సీ మురికి కాలువ

నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

నార్పల,(జనం రిపోర్టర్):శింగనమల నియోజకవర్గము :నార్పల మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో 11 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న సీ.సీ మురికి కాలువ పనుల ను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. వీలైనంత త్వరగా సీసీ మురికి కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధించిన అధికారులకు సూచించారు. అలాగే చెత్తను కాలువలోకి వేయొద్దని ప్రజలను కోరారు. గాంధీజీ విగ్రహ ఏర్పాటు కు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీనార్పల మండల కేంద్రం లోని కూతలేరు బ్రిడ్జి సమీపంలో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్థల పరిశీలన చేశారు అనంతరం కూతలేరు వంకను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించి, వంకలో నెలకొన్న పిచ్చిమొక్కలు, వ్యర్థాలను, చెత్త చెదరాలను తొలగించి,శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

బేగంపేట పి.హెచ్.సి లో 3 సిబ్బంది సస్పెన్షన్,

1 వైద్యాధికారికి షోకాజ్ నోటీసు జారీ ....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...

రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 16. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే 3 ముగ్గురు వైద్య సిబ్బందిని సస్పెండ్ చేస్తూ, వైద్య అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం నాడు ఉదయం 11.45 గంటలకు బేగంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హాజరవడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా, ఆ సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు గైర్హాజరు గమనించిన కలెక్టర్ , పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింగ్ స్టాఫ్ ఈ.ఉమాదేవి, హెల్త్ సూపర్వైజర్ కే.పుష్పవతి , ఎం.పీ.హెచ్.ఈ.ఓ ఏ. సీతా రామయ్య ను సస్పెండ్ చేసినట్లు, వైద్య అధికారి డాక్టర్ జె. ప్రదీప్ కుమార్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా

కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న జ్యోతి భీమ్ భరత్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవెళ్ల (జనం రిపోర్టర్):తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీభవన్ లో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుల కమిటీ సమావేశం లో పాల్గొని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ లు గా పలువురిని ఎన్నుకున్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్‌లి ముత్యాల పుష్పమ్మ జిల్లా సెక్రెటరీమాడి రమ్యశ్రీ చేవెళ్ల నియోజకవర్గం

అధ్యక్షులుఎర్రవాపు సమత మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులుచంద్రిక ప్రసాద్ గౌడ్ శేర్లింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు కడమంచి పుష్పమ్మ శంకర్ పల్లి మున్సిపల్ అధ్యక్షులు గా ఎన్నికయ్యారు

జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు : చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి..!! రూ.100 కోట్ల నిధుల అభివృద్ధి పనులకు శ్రీకారం..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మేడ్చల్ (జనం రిపోర్టర్):ఈ నెల 26 రిపబ్లిక్ దినోత్సవం నుండి రాష్ట్రంలో రైతులకు ఎకరాకు రూ 6 వేల రైతు భరోసా, అర్హులైన ఇళ్ల స్థలం ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం అమలుపరుస్తుందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్, రంగారెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు.బడంగ్ పేట మున్సిపాలిటీ పరిధిలో 45 కోట్ల అభివృద్ధి పనులకు మున్సిపల్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డితో కలిసి అలాగే మేడ్చల్ మున్సిపల్ పరిధిలో రూ.46 కోట్ల నిధులతో అభివృద్ధి

కార్యక్రమాలను ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ తో కలిసి కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత సూదిని జైపాల్ రెడ్డి 83 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.రూ. 38 కోట్ల అమృత్ పథకం నిధుల తో 5 మంచినీటి ట్యాంకులు, రూ. 6 కోట్ల నిధులతో అంతర్గత సిసి రోడ్లు మరియు యూజీడీలు, రూ. 25 లక్షల నిధులతో తుమ్మ చెరువు కట్టకు కంచె తదితరాలను చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజనవరి 26 నుండి సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలలో ఎకరాకు 6000 రూపాయల రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను అమలు చేయబోతున్నా మనీ మహేందర్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో సాగుతున్నా యని మహేందర్ రెడ్డి వెల్లడించారు.ఆకట్టుకున్న ముగ్గురు నేతల కలయికఇదిలా ఉండగా మేడ్చల్ మున్సిపల్ లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన సందర్భంగా కాంగ్రెస్,బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలకు చెందిన ముగ్గురు నాయకులు కలయిక అందరిని ఆకట్టుకుంది.జిల్లా ఇన్చార్జి హోదాలో తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్రెడ్డి ఈ కార్యక్రమాలకు హాజరుకాగా బిజెపి తరపున ఎంపీ గెలిచిన పీటల రాజేందర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు హాజరయ్యారు. పార్టీలు వేరైనా నాయకులు హుందాగా పరస్పరం గౌరవించుకొని పలకరించుకున్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి చలోక్తులు వేయగా రాజేందర్ సైతం అందరితో కలగలుపుగా ఉన్నారు. వీరందరి కలయికపై అంతా మహేందర్ రెడ్డి మహిమ అంటూ చర్చించుకున్నారు.

అసంపూర్ణంగా ఉన్న గురుకుల పాఠశాల భవనాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ& అధికారులు

మడకశిర (జనం రిపోర్టర్):2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్ణంగా ఉన్న గురుకుల పాఠశాల భవనాలను నిర్మించాలని మడకశిరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సీఎం దృష్టికి తెలుపగా వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు గురుకుల పాఠశాల భవనాలను పూర్తి చేయాలని ఆదేశించారు అందులో భాగంగానే బుధవారం బిసి వెల్ఫేర్ యం డి దేవేందర్ రెడ్డి, ఎస్ ఇ శివకుమార్,ఇ రమణ రెడ్డి మడకశిర కు వచ్చి గుండుమల బాలుర గురుకుల పాఠశాల మరియు గుడిబండ బాలికల గురుకుల పాఠశాల భవనాలను పరిశీలించి వెంటనే భవన నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ మదనకుంటప్ప ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ ,వీరశైవ లింగాత్ అధ్యక్షుడు దుర్గేష్,మండల ఎస్సీ సెల్ శ్రీరామప్ప ,బూదిపల్లి జయరామప్ప తెదేపా నాయకులు జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పాలమడుగు, బూరుగువాయి తండా గ్రామాలలో అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ఎటపాక (జనం రిపోర్టర్): పాలమడుగు గ్రామంలో తాటి సుజాత మరియు బూరుగువాయి తండ గ్రామంలో జాటోత్ ద్వాలి అనారోగ్య కారణాల తో మరణించారు వారిది చాలా నిరుపేద కుటుంబమని ఈ విషయాన్ని తెలుసుకున్న జమాల్ ఖాన్ మానవతా దృక్పథంతో మరణించిన కుటుంబానికి తలా ఒక 3000. రూపాయలు చొప్పున మొత్తం 6000 వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కణితి మధు . ఉండేటి వేంకన్న . బొప్పని బాబు జె ఎస్పీ మొల సతీష్. పూయక సింగయ్య.పరిషిక వీరాస్వామి, ఎర్రయ్య, సూర్యం చందు బోడ లింగయ్య జెకెసిటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్టు

గుడిబండ (జనం రిపోర్టర్): ఎస్సైరాజ కుళ్లయప్ప రాబడిన సమాచారం మేరకు, ఎస్సై వారి సిబ్బందితో కలిసి బుధవారం గుడిబండ గ్రామం శివార్లలో బహిరంగ ప్రదేశంలో కూర్చొని, డబ్బులను ఫణంగా పెట్టి "లోపల-బయట' అను జూదమును ఆడుతూ ఉండగా వారిని ఎస్సై రాజుకులయప్ప వారి సిబ్బందితో దాడి చేసి మొరుబాగల్ మరియు వీరజ్జనపల్లి గ్రామాలకు చెందిన మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుండి మొత్తం 4150/- రూ లోపల-బయట ఆడు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు ఈ నలుగురు పై కేసు గా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్ మహమ్మద్ రఫీ, పాతన్న తదితరులు పాల్గొన్నారు

అమీలపై నిలదీస్తే అరెస్టుల... పులుమామిడి గ్రామం బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఫెరోజ్ ఖాన్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్):కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలపై నిలదీస్తే అరెస్టుల అని పులుమామిడి గ్రామ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఫెరోజ్ ఖాన్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆనంద్ తెలిపారు ప్రతిపక్ష యమ్మిలీలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఫెరోజ్ మండిపడ్డాడు. వెంటనే అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని విధులు చేయాలని ఆయన అన్నారు.

జనవరి 16 నుంచి స్కీమ్?ల సర్వేలు.. 20వ తేదీ వరకు 4 పథకాలకు ఫీల్డ్ వెరిఫికేషన్..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్):రైతు భరోసా కోసం సాగు యోగ్యం కాని భూముల వివరాల సేకరణప్రత్యేక యాప్లో భూముల వివరాలు నమోదుకలెక్టర్లతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి అమలుచేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు స్కీమ్ లకు సంబంధించి గురువారం నుంచి ఫీల్డ్వర్వే నిర్వహించనున్నారు.ఈ నెల 20 వరకు సర్వే చేపట్టి లబ్ధిదారుల ముసాయిదా జాబితా రెడీ చేయనున్నారు. తర్వాత 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించి జాబితాలు ఫైనల్ చేస్తారు. లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ఎప్పటికప్పుడు 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ పూర్తిచేస్తారు. ఫీల్డ్వర్వే, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి అర్జీలను స్వీకరిస్తారు. ఆ తర్వాత ఫైనల్ లిస్టును అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో, ఫ్లెక్సీల్లో ప్రచురిస్తారు. గ్రామసభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శిని ఒక టీమ్ గా.. వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ ఒక టీమ్ గా, 4, 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపీడీఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ ను కలిపి కోఆర్డినేషన్ టీమ్గా నియమించారు. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఢిల్లీ నుంచి కలెక్టర్లతో బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. సాగు యోగ్యం కాని భూముల గుర్తింపుసాగు భూములకు మాత్రమే రైతుభరోసా ఇస్తామని ఇప్పటికే సర్కారు ప్రకటించింది. దీంతో సాగులో లేని భూములను గుర్తించేందుకు గురువారం నుంచి ఫీల్డ్ సర్వే చేయనున్నారు. ఇప్పటికే ఇరిగేషన్, ఇండస్ట్రీల అవసరాల కోసం ప్రభుత్వం సేకరించిన భూములను, నాలా కన్వర్షన్అయిన భూములను, వెంచర్లకు సంబంధించిన రికార్డులు రెవెన్యూ, అగ్రికల్చర్శాఖలకు చేరాయి. వాటి ఆధారంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి, నిర్ధారించనున్నారు. ఇందుకోసం తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయాధికారులు, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖల ఏఈలు, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు, వివిధ శాఖల సూపరింటెండెంట్ల ఆధ్వర్యంలో మండలాలవారీగా స్పెషల్టీమ్లు ఏర్పాటుచేశారు. వీటిలో ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏఈవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ ఏపీవోలు, సాంకేతిక సహాయకులు, ఇతర సిబ్బంది సభ్యులుగా ఉంటారు. ప్రభుత్వం తాలుత ఇచ్చిన ఆదేశాల ప్రకారం తహసీల్దార్లు, వ్యవసాయాధికారుల నేతృత్వంలో వ్యవసాయ విస్తరణాధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి, గ్రామసభలు నిర్వహించాలి. కానీ లక్షల ఎకరాల్లో భూములు ఉండటం, రికార్డుల తనిఖీలు, క్షేత్రస్థాయి పరిశీలన ఈ నలుగురితో సాధ్యం కాదని ఇతర శాఖల సిబ్బందిని చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూ భారతి నుంచి దాదాపు కోటి 52 లక్షల ఎకరాల డేటాను జిల్లాలవారీగా పంపారు. అందులో సాగుకు యోగ్యం కాదో ఆ భూములను ప్రత్యేక యాప్ లో బ్లాక్ లిస్ట్ లో మార్కింగ్ ఎంట్రీ చేస్తారు. ఏయే భూములకు రైతు భరోసా ఇస్తారో ఫ్లెక్సీ ల్లో, గ్రామ సభల్లో ప్రదర్శిస్తారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆధార్తో లింక్

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు రూ. 6,000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందిస్తారు. ఈ పథకానికి ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తి చేసినవారి జాబితా రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాలకు చేరింది. లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీల గుర్తింపు కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయాలని నిర్ణయించారు. ఇందుకు ఎంపీడీవోలకు బాధ్యతలు అప్పగించారు. ఎంపీడీవోలు, ఎంపీవోలు సమన్వయంతో గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలి. గ్రామ సభల్లో అభ్యంతరాలు వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

రేషన్ కార్డులకు ఇలా..

కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితాను రెడీ చేసిన ప్రభుత్వం అన్ని జిల్లాలకు వాటిని పంపించింది. ఇందుకోసం జిల్లా స్థాయిలో అడిషనల్కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓకు పర్యవేక్షక బాధ్యతలు అప్పగించింది. మండల స్థాయిలో ఎంపీడీవో, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్చేయనున్నారు. లిస్టు ఆధారంగా దరఖాస్తుదారుల కుటుంబ వివరాలను సేకరించే బాధ్యతను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించారు. భూములు, ఆదాయం తదితర వివరాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గుర్తించి, ఫీల్డ్ వెరిఫికేషన్ ఫామ్లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ముసాయిదా జాబితాలను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించనున్నారు. కాగా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇప్పటికే ఒక లిస్ట్ రెడీ అయింది. దీనిని కూడా మరోసారి పరిశీలించి తొలి ప్రాధాన్యతలో ఇచ్చే ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల్లో ఫైనల్ చేస్తామని ఓ ఉన్నతాధికారి 'వెలుగు'కు చెప్పారు.

: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్):గురువారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేపడుతున్న పనులు, వట్టి మీనపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు, పులుమామిడి పొలాల్లో రైతు భరోసా సర్వేలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారుప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులను కేటాయించడం జరుగుతుందని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు కూడా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను వారం రోజుల లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో లైట్లు, ఫ్యాన్లు సరిపడే విధంగా అమర్చుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి కిటికీలు, వెంటిలేటర్లకు

పాఠశాలను సందర్శించి సామ్ మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకుని బియ్యం నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడికి సరఫరా చేస్తున్న బాలామృతం , బియ్యం తదితర వాటిని ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని అంగన్వాడి టీచర్ కు కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు విధిగా పర్యటించి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో డిఎంహెచ్ఓ వెంకటరవణ, తహసిల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రోహిత్, సూపర్డెంట్ విజయ్ కుమార్ మీనపల్లి పంచాయతీ కార్యదర్శి గీత, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది బాలరాజ్, సూపర్వైజర్లు ఏ నేమ్ లు తదితరులు పాల్గొన్నారు.

దోమతెరల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా భవనం పైన చెత్తాచెదారం తో పాటు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధిపరిచేందుకు నిధులను కేటాయించడం జరిగిందని ఇందులో భాగంగానే నవాబ్ పెట్ ఆసుపత్రిని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అన్ని వసతులతో అభివృద్ధి పరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోనీ ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వట్టిమీనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే , రైతు భరోసా సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా ను అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా వట్టిమీనపల్లి అంగన్వాడి పూర్వ ప్రాథమిక

25 సెవర్లు బంగారం చోరీ

రేపల్లె (జనం రిపోర్టర్):రేపల్లె పట్టణము లోని 23 వ వార్డ్ కు చెందిన అలపర్తి లావణ్య భర్త వాసు అను ఆమె ది 02.01.2025 వ తేదీన తన పుట్టింటికి బాపట్ల వెళ్లినట్లు, తన ఇద్దరు పిల్లలు హైదరాబాద్ వెళ్ళినట్లు, ఈ రోజు ఇంటికి వచ్చి చూడగా ఇంటికివేసిన తాళము పగల కొట్టబడి ఉన్నట్లు లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరచి ఉన్నట్లు అందులో ఉండవలసిన షుమారు 25 సవర్ల బంగారపు ఆభరణములు కనిపించనట్లుగా ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటిలో ఎవరు లేని సమయములో దొంగతనము చేసినట్లుగా ఇఒచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు. దర్యాప్తు బాగముగా క్లూస్ టీం నూ పిలిపించి ఆదారములు సేకరి%శీ%చినారు. ఎవరైనా ఇళ్ళు వదిలి ఎక్కడైనావెళ్ళేటప్పుడు పోలీస్ వారికి తెలియపరిస్తేఎల్ హ చ్ ఎం ఎస్ పరికరము ఆ ఇంటిలో అమరుస్తాము అని తెలియ చేసినారు.

ఆధార్ సేవా శిబిరం గడువు తేదీని పెంచాలి.

టోకెన్ల సంఖ్య తక్కువ ఉండడంతో ఇబ్బంది పడుతున్న వినియోగదారులు

వరంగల్: (జనం రిపోర్టర్):నల్లబెల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 8న తాహసిల్దార్ ముప్పు కృష్ణ ఆధార్ సేవ శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. సంక్రాంతి పండుగ సెలవు దినాలు ఉండడంతో చాలామంది వినియోగిం చుకోలేకపోయారు. అలాగే ఒకరోజు పరిమితి 50 టోకెన్ల వరకు ఉండడం ద్వారా కూడా చాలామంది వెనుకకు తిరిగి వెళ్ళిపోవడం జరుగుతుంది. కాబట్టి దీనిపై ఎమ్మార్వో ముప్పు కృష్ణ స్పందించి టోకెన్ల సంఖ్య పెంచి అలాగే గడువు కూడా పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జనవరి 21 నుండి రైతు జాతా పున:ప్రారంభం

చండీగఢ్: జనవరి 21 నుండి రైతు జాతాను పున:ప్రారంభించనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి. పంజాబ్ హర్యానాల మధ్య శంభుసరిహద్దు నుండి 101 మంది రైతుల బృందం ఢిల్లీమార్చ్ చేపట్టనుందని కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) నేత సర్వాన్‌సింగ్ పంధేర్ గురువారం ప్రకటించారు. జనవరి 21 నుండి 101 మంది రైతులతో జాతాను పున:ప్రారంభించాలని సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం ఎస్‌కెఎం), కెఎంఎంలు నిర్ణయించినట్లు తెలిపారు. గత 11 నెలలుగా శంభు, ఖన్నౌరిల్లో దీక్ష చేపడుతున్నప్పటికీ .. రైతుల డిమాండ్లను కేంద్రం ఆమోదించడం లేదని సర్వాన్‌సింగ్ మండిపడ్డారు. రైతులతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా లేదని, ఆందోళనను మరింత తీవ్రతరం చేయాలన్నది రెండు సంఘాల నిర్ణయమని అన్నారు. గత 50 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్‌కి సంఘీభావంగా 111 మంది రైతుల బృందం కన్నౌరీ సరిహద్దులో ఆమరణ దీక్ష చేపట్టిన మరుసటి రోజు ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. డిసెంబర్ 6, డిసెంబర్ 8 మరియు డిసెంబర్ 14 తేదీలలో 101 మంది రైతులతో కూడిన జాతా శంభు సరిహద్దు నుండి ఢిల్లీ వెళ్లేందుకు యత్నించిన సంగతి తెలిసిందే. ఈ మూడు ప్రయత్నాల్లో రైతులపై భద్రతా బలగాలు, హర్యానా పోలీసులు టియర్‌గ్యాస్, షెల్స్‌ను ప్రయోగించాయి. దీంతో దాదాపు 50 మంది రైతులకు గాయాలయ్యాయి. డిసెంబర్ 14న ఈ జాతాలో పాల్గొనని ఓ రైతు విషం తాగాడు.

ఈసిని నిలదీసిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : బిజెపిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆప్ చీఫ్ కేజ్రీవాల్ గురువారం ఎన్నికల కమిషన్ (ఈసి)ని నిలదీశారు. బిజెపి నేత పర్వేష్ వర్మ బహిరంగంగా నగదు, వస్తువులు పంపిణీ చేశారని ప్రపంచమంతా చెబుతున్నప్పటికీ, ఈసికి మాత్రం ఆధారాలు, సాక్షులు లభించడం లేదని దుయ్యబట్టారు. ఓట్ల కోసం బిజెపి నేత పర్వేష్ వర్మ నగదు, వస్తువులు పంపిణీ చేస్తున్నారని ఆప్ ముఖ్యమంత్రి అతిషి మండిపడిన సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గంలో ముక్కోణపు పోటీ నెలకొంది. కేజ్రీవాల్‌పై బిజెపి నుండి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మ,, కాంగ్రెస్ నుండి షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్‌లు పోటీపడుతున్నారు. ఢిల్లీలోని అధికార ఆప్ పార్టీ దేశంలోని రోహింగ్యాలను, అక్రమవలసదారులకు అండగా నిలుస్తోందని బిజెపి విమర్శించింది. అక్రమంగా వలస వచ్చిన వారికి లబ్ధి చేకూరకుండా ఓటరు కార్డుల సర్వే చేపట్టామని చెప్పుకొచ్చింది. వర్మపై ఆప్ చేసిన ఫిర్యాదులను పరిశీలించాల్సిందిగా గతంలో ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌ని ఈసి ఆదేశించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి.

సుప్రీంకోర్టు జడ్జీగా జస్టిస్ కృష్ణన్ వినోద్ చంద్రన్ ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు జడ్జీగా జస్టిస్ కృష్ణన్ వినోద్ చంద్రన్ ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా గురువారం ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయన నియామకంతో సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 33కి చేరింది. పూర్తి బెంచ్ కోసం మరొకరి నియామకం జరగాల్సి వుంది. జస్టిస్ చంద్రన్ గతంలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ ఏడాది జనవరి 7న చంద్రన్‌ను సుప్రీంకోర్టు జడ్జీగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫార్సు చేసింది. జస్టిస్ చంద్రన్ 2011లో కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం 2023 మార్చిలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

అంతరిక్షంలో స్పేడెక్స్ అనుసంధానం విజయవంతం

న్యూఢిల్లీ : స్పేడెక్స్ డాకింగ్ ప్రయోగం విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) గురువారం ప్రకటించింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ చారిత్రాత్మక ప్రయోగాన్ని చేపట్టిన నాలుగవ దేశంగా భారత్ నిలిచింది. డిసెంబర్ 30న పిఎస్‌ఎల్‌వి సి60 ద్వారా ప్రయోగించిన రెండు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన సంగతి తెలిసిందే. ఈ రెండు ఉపగ్రహాలు ఎస్‌డిఎక్స్01 (ఛేజర్), ఎస్‌డిఎక్స్ 02 (టార్గెట్)లను ఇస్రో టెలీమెట్రీలోని మిషన్ ఆపరేషన్స్ కాంప్లెక్స్ (ఎంఒఎక్స్) నుండి అంతరిక్షంలోకి అనుసంధానం చేసినట్లు ఇస్రో ప్రకటించింది. క్లిష్టతరమైన డాకింగ్ విధానాన్ని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ మరియు కమాండ్ నెట్‌వర్క్ (ఐఎస్‌టిఆర్‌ఎసి) పర్యవేక్షించిందని తెలిపింది. అంతరిక్ష నౌక డాకింగ్ పూర్తయిందని, ఇదో చారిత్రాత్మక క్షణమని ఇస్రో సోషల్‌మీడియా ఎక్స్‌లో పేర్కొంది. చంద్రునిపైకి భారతీయ వ్యోమగామిని పంపడం, చంద్రుని నుండి నమూనాలను భూమిపైకి తీసుకురావడం, భారతీయ అంతరిక్ష కేంద్ర నిర్వహణకు ఈ సాంకేతికత అవసరమని తెలిపింది.ఎ

అభ్యర్థుల నాలుగో జాబితాను విడుదల చేసిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు అధికారంలో ఉంది. అయితే గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఎదురుదెబ్బ తగిలింది. వచ్చే నెల ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, బిజెపి పార్టీలతో కాంగ్రెస్ పోటీ పడనుంది. బుధవారం 16 మంది అభ్యర్థులతో నాలుగో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఐదు నియోజకవర్గాల అభ్యర్థులను హస్తంపార్టీ ఇప్పటికే ఖరారు చేసింది. అయితే రోహ్తాస్ నగర్, తిమార్‌పూర్ స్థానాలకు ఆ పార్టీ ఇప్పటివరకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయలేదు. కాగా, అభ్యర్థుల ఐదో జాబితాలో పలువురు ప్రముఖులు ఉన్నారు. బవానా నియోజకవర్గం నుంచి సురేంద్ర కుమార్ (ఎస్సీ), రోహిణి నుంచి సుమేష్ గుప్తా, కరోల్ బాగ్ (ఎస్సీ) నుంచి ధనక్, తుగ్లకాబాద్ నుంచి వీరేంద్ర బిధూరి, బదర్‌పూర్ నుంచి అర్జున్ భదానా అభ్యర్థులుగా నిలవనున్నారు. ఢిల్లీలో 5వ తేదీ మొదటి దశలోనే ఎన్నికలు జరగనున్నాయి. 8వ తేదీ ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి.

నీరుగారుతున్న మామిడి రైతుల ఆశలు

వాతావరణ మార్పులతో విరబూయని పూత

చలి వల్ల ఆలస్యమవుతున్న వైనం

దిగుబడిపై పడనున్న ప్రభావం

ఆందోళనలో రైతన్నలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 15 వేలకు పైగా ఎకరాల్లో మామిడి తోటలు

మామిడి రైతుకు దిగుబడి దిగులు పట్టుకుంది. వాతావరణంలో మార్పుల కారణంగా ఈ ఏడాది మామిడి పూత ఆలస్యమవుతోంది. జనవరి మాసం ప్రారంభమై పక్షం రోజులైనా ఆశించిన మేర పూత రాలేదు. ఏటా డిసెంబర్ చివరికల్లా మామిడిచెట్లు పూతతో నిండి కళకళలాడేవి. ఈసారి చలి తీవ్రత, పొగమంచు ప్రభావంతో ఆ పరిస్థితి కనిపించకపోవడంతో ఎన్నో ఆశలతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ కనిపిస్తున్న మామిడితోట కర్నూలు మండలం శివరామపురం గ్రామం రైతుది. ఎలాగైనా ఈసారి మంచి దిగుబడులు సాధించాలని పైరు చీడ పీడల బారిన పడకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాడు. వేలాది రూపాయలు పెట్టి ఎప్పటికప్పుడు మందులు పిచికారీ చేశాడు. చివరకు చలి తీవ్రత, పొగమంచు ఆశలపై నీళ్లు చల్లాయి. ఇప్పటి వరకు చెట్లకు పూత పూయలేదు.

కర్నూలు(అగ్రికల్చర్): ఈసారి వ్యవసాయం రైతులకు కలిసి రాలేదు. తొలుత అధిక వర్షాలు, తర్వాత వర్షాభావంతో ఖరీఫ్ నిరాశకు గురి చేస్తే, వరుస తుఫానులు రబీ ఆశలను దెబ్బతీశాయి. ఈ క్రమంలో కొందరు రైతులు మామిడి తోటలపై నమ్మకం పెంచుకుంటే ప్రస్తుతం నెలకొన్న చలి తీవ్రత ప్రతికూలంగా మారింది. మామిడి తోటలు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా కూడా ఒకటి. ఈ జిల్లాలో మామిడి తోటలు భారీగానే ఉన్నాయి. మామిడితోటలకు పెట్టింది పేరు బనగానపల్లె ప్రాంతం. బనగానపల్లె, అవుకు, సంజామల, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, పాణ్యం, వెల్దుర్తి, బేతంచెర్ల తదితర మండలాల్లో భారీగా మామిడి తోటలున్నాయి. దీనికి తోడు గత ప్రభుత్వ ప్రోత్సాహంతో 2019 నుంచి 2024 వరకు ఉమ్మడి జిల్లాలో మామిడి తోటలు విస్తారంగా అభివృద్ధి చెందాయి. ఒకవైపు ఉపాధి నిధులతో 100 శాతం సబ్సిడీ ఇస్తుండటం, మరోవైపు ఉద్యాన శాఖ ఆకర్షనీయమైన రాయితీల వల్ల మామిడితోటలు పెరిగాయి.

కర్నూలు జిల్లాలో విభిన్న పరిస్థితి

జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో మామిడి పూత కొంత కనిపిస్తుండగా..తూర్పు ప్రాంతంలో ఇంకా పట్టే దశలోనే ఉంది. ఈభిన్న పరిస్థితికి వాతావరణంలో మార్పే కారణంగా కనిపిస్తోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా జిల్లాలో చలి వాతావరణం నెలకొంది. ఉష్ణోగ్రతలు 10-11 డిగ్రీలకు పడిపోయాయి. ఈ వాతావరణం మామిడికి ఇబ్బందికరంగా మారింది. చల్లని వాతావరణం ఉంటే తోటల్లో కొత్త చిగుళ్లు వస్తాయి. నేడు పలు ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉంది. ఈ కారణంగా మామిడిలో కొత్త చిగుళ్లు కనిపిస్తున్నాయి.

ఫలరాజుపై మంచు పంజా!

పత్తికొండ, దేవనకొండ. తుగ్గలి, గూడూరు, సి.బెళగల్ ప్రాంతాల్లో 50 శాతం వరకు మామిడి పూత వచ్చింది. వెల్దుర్తి, ఓర్వకల్లు, బేతంచెర్ల, అవుకు, బనగానపల్లి, కృష్ణగిరి, కల్లూరు, కోవెలకుంట్ల తదితర ప్రాంతాల్లో 30 నుంచి 40 శాతం వరకే పూత వచ్చింది. మామూలుగా అయితే జనవరి మొదటి పక్షంలోపు అన్ని ప్రాంతాల్లోని మామిడిలో 80 శాతంపైగా పూత రావాలి. వాతావరణం చల్లగా ఉండటం, పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉండటం ద్వారా పలు ప్రాంతాల్లో పూత ఆలస్యమవుతోంది. ఒకతోటలో 100 చెట్లు ఉంటే ఇందులో 35-40 శాతం చెట్లు పూతకు వచ్చాయి. మిగిలిన చెట్లలో పూత ఆలస్యమవుతోంది. జనవరి మొదటి పక్షం గడుస్తున్నా ఆశించిన మేర పూత పట్టకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు చలి తీవ్రత వల్ల తేనెమంచు, పురుగుల బెడద పెరుగుతోంది. ఇది మామిడి రైతులను నిరాశకు గురి చేస్తోంది.

వచ్చిన పూత నిలిచేనా...

కొన్ని ప్రాంతాల్లో పూత ఆశాజనకంగా వచ్చినప్పటికీ నిలిస్తేనే కాపు బాగుంటుంది. సంక్రాంతి తర్వాత ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడు పూత పిందె రాలిపోతుంది. 2022-23, 2023-24 సంవత్సరాల్లో ఆరంభంలో పూత బాగానే వచ్చినప్పటికి తర్వాత ఎండల ప్రభావంతో 60 శాతంపైగా రాలిపోయింది. ఈ సారి కొన్ని ప్రాంతాల్లో పూత విశేషంగా వచ్చినప్పటికి ఎంత వరకు నిలిచి కాపుగా మారుతుందనేది ప్రశ్నార్థకం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 16000 ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి.ఇందులో కర్నూలు జిల్లాలో 4848 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 10,167 ఎకరాల్లో మామిడి తోటలు అభివృద్ధి చెందాయి. ఇప్పటి వరకు 40 శాతం తోటల్లో 50 శాతంపైగా పూత వచ్చింది. 50 శాతం తోటల్లో 30 శాతం వరకే పూత వచ్చింది. 10 శాతం తోటల్లో ఇంకా పూత రాలేదు. పూత రావడంలో హెచ్చు తగ్గులుండటానికి వాతావరణ పరిస్థితులే కారణమని ఉద్యాన అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి చెందిన మామిడిలో 70 నుంచి 80 శాతం వరకు బేనిసా ఉంటోంది. బేనిసా చెట్లు ఒక ఏడాది బాగా కాపు ఇస్తే... మరుసటి ఏడాది కాపునకు రావు. మామిడిలో చాల వరకు పూత రాకపోవడానికి ఇది కూడా ఒక కారణమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే పూతను బట్టి మామిడి కొనుగోలు యత్నాలు జరుగుతాయి. పూత బాగా నిలిస్తే ఎకరాకు 7-8 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఈ సారి వాతావరణం ప్రతికూలతతో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

గతేడాది పూత బాగుండేది

నాకు రెండు ఎకరాల్లో మామిడి తోట ఉంది. గతంలో ఈ సమయానికి మామిడి చెట్లకు పూత బాగా ఉండేది. ఇప్పటి వరకు ఆశించిన మేర పూత లేదు. తేమశాత ఎక్కువ కవడామో లేక వాతావరణ ప్రభావమో తెలియదు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టాను. పంట రాకపోతే ప్రభుత్వం అదుకోవాలి.

దిగుబడిపై ప్రభావం

నేను బనగానుపల్లె, పాణ్యం, బేతంచర్ల మండలాల్లో సుమారు 14 ఎకరాల తోటలను రూ.3 లక్షల కౌలు ఇచ్చి తీసుకున్నాను. దీనికితోడు మందుల పిచికారీ తదితర వాటి కోసం లక్షకు పైగా ఖర్చు చేశాను. సాధారణంగా ఈ సమయానికి పూత వచ్చి ఉండాలి. ఆలస్యం కావడంతో దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంది.-పాంషా, మామిడి తోటల కౌలు రైతు, బనగానపల్లె

మామిడిలో పూతరాకపోతే ఇలా చేయాలి

పలు ప్రాంతాల్లో మామిడిలో పూత రావడం ఆలస్యమ్చువుతోంది. పూత రాని పక్షంలో 13-0-45 రసాయన ఎరువు 10 గ్రాములు, 3 గ్రాముల సల్ఫర్, 1.6 ఎంఎల్ మోనోక్రోటోపాస్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. దీంతో పాటు పూత రానితోటల్లో పొగపెట్టాలి. ఇలా చేయడం ద్వారా పూత వచ్చే అవకాశం ఉంది. మరో 10-15 రోజుల్లో అన్ని ప్రాంతాల్లోని అన్ని తోటల్లో పూత వచ్చే అవకాశం ఉంది. పూత వచ్చిన తర్వాత చెట్లకు ఎరువులు వేసి తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. పూత వచ్చిన తోటల్లో చీడపీడల యాజమాన్యంలో భాగంగా సాఫ్-2 జిఎం, క్లోరోపైరిఫాస్ 2 ఎంఎల్, బోరాన్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పచ్చి పూత ఉన్నట్లైతే ఇమిడాక్లోప్రిడ్ 0.3 గ్రాములు, హెక్సాకొనజోల్ 1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాల్సి ఉంది.

హమాస్-ఇజ్రాయెల్ ఒప్పందం, ఆ ఘనత ఎవరికంటే..

ఇజ్రాయెల్-హమాస్ మధ్య శాంతి ఒప్పందం ఓ కొలిక్కి రావడంపై అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బంధీలను విడిచిపెట్టడంతో పాటు కాల్పుల విమరణ ఒప్పందానికి సిద్ధపడడంతో ఇరువర్గాలను ట్రంప్ మెచ్చుకున్నారు. అయితే.. మరో ఐదు రోజుల్లో ఆయన వైట్‌హౌజ్‌లో అడుగుపెట్టబోతున్న సంగతి తెలిసింది. ఈలోపే గాజా యుద్ధం ముగింపు దిశగా అడుగు పడడాన్ని ఆయన తన విజయంగా అభివర్ణించుకుంటున్నారు. "కిందటి ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మేం చారిత్రక విజయం సాధించాం. ఆ ఫలితమే ఈ కాల్పుల విరమణ ఒప్పందం అని తన ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ ఉంచారు. నిబద్ధతతో కూడిన తన పరిపాలన.. శాంతి, సామరస్యంతో ప్రపంచానికి శక్తివంతమైన సంకేతాలను పంపిందని విశ్వసిస్తున్నట్లు చెబుతున్నారాయన. ఇజ్రాయెల్ సహా మా మిత్రపక్షాలతో మేం(అమెరికా) సత్సంబంధాలు కొనసాగిస్తాం. అలాగే.. గాజాను మళ్లీ ఉగ్రవాదులకు స్వర్గధామంగా మార్చబోం అని ఆయన రాసుకొచ్చారు. తాజాగా హమాస్‌కు ట్రంప్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టకముందే హమాస్ ఉగ్రవాద సంస్థ చెరలో ఉన్న బందీలను విడిచిపెట్టాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టేసరికి బందీలు తిరిగి రాకపోతే పశ్చిమాసియాలో ఆకస్మిక దాడులు జరుగుతాయని హెచ్చరించారు.కాగా, హమాస్‌కు ట్రంప్ ఇలా సీరియస్ వార్నింగ్ ఇవ్వడం ఇదేమీ మొదటిసారి కాదు. గతేడాది డిసెంబర్‌లో కూడా తీవ్రంగా హెచ్చరించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు చల్లార్చేందుకు అమెరికా సహా పలు దేశాలు నిర్విర్వామంగా కృషి చేస్తూ వస్తున్నాయి. గాజా శాంతి స్థాపనకు మధ్యవర్తిత్వం వహించిన ఈజిప్ట్, ఖతార్‌ల పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అయితే ఆ టైంలో(కిందటి ఏడాది మే చివర్లో) ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే దిశగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కొత్త ఒప్పంద ప్రతిపాదనను తీసుకొచ్చారు. బందీల విడుదలతోపాటు కాల్పుల విరమణకు అందులో పిలుపునిచ్చారు. ఖతార్ ద్వారా హమాస్‌కు సైతం ఆ ఒప్పందం చేరవేశారు. ఇక గత కొన్ని వారాలుగా ఎడతెగక సాగిన చర్చలు, దఫదఫాలుగా బందీల విడుదలకు హమాస్ అంగీకరించడం, తమ కారాగారాల్లో మగ్గుతున్న వందలమంది పాలస్తీనియన్లను విడిచిపెట్టేందుకు ఇజ్రాయెల్ తలూపడం వంటి పరిణామాలు ఒప్పందం కుదిరేందుకు దోహదం చేశాయి.

బైడెన్ ప్రతిపాదించిన ఒప్పందం ఇదే..

మొదటి దశ

ఇది ఆరు వారాలు కొనసాగుతుంది. ఇందులో ఇజ్రాయెల్-హమాస్ బలగాలు పూర్తిస్థాయిలో కాల్పుల విరమణను పాటించాలి. గాజాలోని జనాలు ఉండే ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ బలగాలు వెనుదిరగాలి. వందల మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయాలి. ప్రతిగా మహిళలు, వృద్ధులు సహా పలువురు బందీలను హమాస్ అప్పగించాలి.

రెండో దశ

సైనికులు సహా సజీవ ఇజ్రాయెలీ బందీలందరినీ హమాస్ విడిచిపెట్టాలి. గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలు పూర్తిగా వెనక్కి వచ్చేయాలి.

మూడో దశ

గాజాలో పునర్నిర్మాణ పనులు భారీస్థాయిలో ప్రారంభమవుతాయి. బందీలుగా ఉన్నప్పుడు ప్రాణాలు కోల్పోయినవారి అవశేషాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించాలి. అయితే.. బైడెన్ ప్రతిపాదించిన ఒప్పంద సూత్రాలకే ఇరు వర్గాలు అంగీకరించాయా? లేదంటే అందులో ఏమైనా మార్పులు జరిగాయా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. మధ్యవర్తులు చెబుతున్న సమాచారం ప్రకారం.. తొలి దశలో యుద్ధం నిలిపివేతపై చర్చలను ప్రారంభించడంతో పాటు, ఆరు వారాల పాటు కాల్పుల విరమణ పాటించాలి. హమాస్ చెరలో బందీలుగా ఉన్న సుమారు 100 మందిలో 33 మందిని ఈ సమయంలో విడిచిపెట్టాలి" అని ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ప్రపంచమంతా ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న గాజా కాల్పుల విరమణ ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. ఖతార్ రాజధాని దోహా ఇందుకు వేదికైంది. 15 నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ బుధవారం ఇజ్రాయెల్-హమాస్‌లు ఓ అంగీకారానికి వచ్చినట్లు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ప్రతినిధులు ధృవీకరించారు. ఈ ఒప్పందంపై గురువారం ప్రకటన చేసేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సన్నద్ధమవుతున్నారు.

ఖతార్ పాత్ర ప్రత్యేకం..

కాల్పుల విరమణ ఒప్పందానికి అమెరికా, ఖతార్, ఈజిప్టులు మధ్యవర్తిత్వం వహించాయి. ఈక్రమంలో రెండుసార్లు కాల్పుల విరమణపై చర్చలు జరగ్గా అవి ఫలించలేదు. అయితే గాజాలో శాంతి స్థాపన కోసం ఖతార్ చేసిన మధ్యవర్తిత్వ ప్రయత్నాలు మొదటి నుంచి ఆసక్తికరంగా సాగాయి. 2012 నుంచి దోహాలో హమాస్ తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. దీంతో పశ్చిమాసియా ఉద్రిక్తతలను చల్లార్చే ప్రయత్నాల్లో ఖతార్ కీలకంగా వ్యవహరిస్తుందని తొలి నుంచి చర్చ నడుస్తోంది. అందుకు తగ్గట్లే ఖతార్ ఈ చర్చల్లో ముందుకు వెళ్లింది కూడా. అయితే ఒకానొక దశలో అమెరికా ప్రతిపాదించిన ఒప్పందంపై హమాస్ వెనక్కి తగ్గింది. దీంతో మధ్యవర్తిత్వం వహించే ప్రయత్నాలను ఖతార్ నిలిపివేసిందన్న కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే ఖతార్ వాటిని ఖండించింది. అదే సమయంలో దోహాలో హమాస్ కార్యకలాపాలను బహిష్కరించాలని అమెరికా ఇచ్చిన పిలుపును కూడా ఖతార్ పక్కన పెట్టి మరీ చర్చలకు ముందుకు తీసుకెళ్లి పురోగతి సాధించింది ఖతార్.

గాజా బాధ్యత ఎవరిది?

తాజా ఒప్పందంపై పలు అనుమానాలు నెలకొన్నాయి. ఈ ఒప్పందం ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధానికి శాశ్వత ముగింపు పలుకుతుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇజ్రాయెల్ బలగాలు గాజా నుంచి పూర్తిగా వెనక్కుమళ్లుతాయా?.. లేకుంటే పాక్షికంగానే జరుగుతుందా?. భవిష్యత్తులో కాల్పుల విరమణ ఉల్లంఘన జరగకుండా ఉంటుందా? అన్నింటికి మించి.. యుద్ధంతో నాశనమైన గాజా ప్రాంతాన్ని ఎవరు పాలిస్తారు? దాని పునర్నిర్మాణానికి ఎవరు బాధ్యత తీసుకుంటారు అనే ప్రశ్నలపై స్పష్టత రావాల్సి ఉంది. ఒకవైపు కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించినట్లు హమాస్ తెలిపింది. అయితే ఒప్పందం తుది ముసాయిదాపై ఇంకా కసరత్తు జరుగుతోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం పేర్కొంది. మరోవైపు తాజా ఒడంబడికకు నెతన్యాహు క్యాబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ లాంఛనం పూర్తికావచ్చని భావిస్తున్నారు. ఒప్పందం ఆదివారం నుంచి అమలులోకి వస్తుందని మధ్యవర్తిత్వం వహించిన ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహ్మాన్ అల్‌థానీ ప్రకటించారు. అక్టోబరు 7, 2023న సరిహద్దులు దాటి ఇజ్రాయెల్‌లో ప్రవేశించి 1200 మంది ఆ దేశ పౌరులను హతమార్చి, 250 మందిని బందీలుగా చేసుకోవడం ద్వారా హమాస్ మధ్య ఆసియాలో యుద్ధానికి బీజం వేసింది. హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా, హూతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడులకు దిగాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పరస్పర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. 46 వేల మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారు.తాజా పరిణామం గాజాలో నిరాశ్రయులైన వేలమంది తిరిగి కోలుకోవడానికి, ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున మానవతా సహాయం అందడానికి ఉపకరించనుంది.

ఆరోగ్య.. సంతాన ప్రదాత : మల్లూరు నరసింహస్వామి

హిరణ్యకశిపుడి ఆగడాలను అంతమొందించడానికి భక్త ప్రహ్లాదుడికి ముక్తిని ప్రసాదించడానికి శ్రీహరి ఎత్తిన అవతారమే నరసింహావతారం. ఆ నృసింహ దేవుడు తన ఉనికిని చాటుకోవడానికి అనేక క్షేత్రాలలో అవతరించాడు. అలాంటి పుణ్య క్షేత్రాలు తెలుగు రాష్ట్రాలలో తొమ్మిది ఉన్నాయి. వాటినే మనం నవ నరసింహ క్షేత్రాలని పిలుస్తున్నాం.. ఆ నవ నరసింహ క్షేత్రాలలో మొట్టమొదటి క్షేత్రంగా మల్లూరు హేమాచల లక్ష్మి నరసింహ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. వరంగల్ జిల్లా మంగ పేట మండలంలో ఉన్న ఈ క్షేత్రంలో స్వామి హేమాచల లక్ష్మి నరసింహస్వామిగా పూజాదికాలు అందుకుంటున్నాడు. సంతాన, ఆరోగ్య ప్రదాతగా విశేష ఖ్యాతిగడించాడు స్వామి. వరంగల్ పట్టణానికి 135 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ అటవీ వనాలు కొండలు మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో అలరారుతోంది. మల్లూరు గ్రామానికి ఎనిమిది కిలోమీటర్లు దూరంలో ఉన్న ఈ ఆలయం హేమాచలం అనే కొండ మీద అలరారుతోంది. హేమాచల నరసింహ స్వామిని దర్శించుకోవడం వల్ల సమస్త శత్రు బాధలు తీరుతాయంటారు. ఇక్కడి స్వామి వారి మూర్తి అయిదు వేల సంవత్సరాల నాటిదని ఇక్కడి ఆధారాల ద్వార తెలుస్తోంది. సాక్షాత్తు దేవతలే ఇక్కడ స్వామివారిని ప్రతిష్టించినట్లు చెబుతారు. గర్భాలయంలో స్వామి వారి మూర్తి మానవ శరీరంలా మెత్తగా దర్శనమిస్తుంది . స్వామి వారి ఛాతీ మీద రోమాలు దర్శనమిస్తాయి. అలాగే స్వామి వారి శరీరాన్ని ఎక్కడ తాకినా మెత్తగా ఉంటుంది. ఉదర భాగం కూడా మానవ శరీరంలా మెత్తగా ఉండి.. మనుషులకు వచ్చినట్టే చెమట కూడా వస్తుంది. స్వామి వారి నాభి భాగంలో ఓ రంధ్రం దర్శనమిస్తుంది. దీనినుంచి నిరంతరం ఓ ద్రవం కారుతుంటుంది. దీనిని అదుపు చేయడానికి ఆ భాగంలో గంధాన్ని పూస్తారు. పూర్వకాలంలో స్వామి వారి విగ్రహాన్ని తరలించినపుడు, బొడ్డు దగ్గర ఇలా రంధ్రం పడిందంటారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆ బొడ్డు భాగంలో ఉంచిన గంధాన్నే ప్రసాదంగా ఇస్తారు.

ఆరోగ్యామృతం ఆ నీరు

ఇక స్వామివారి పాదాల చెంత నుంచి నిత్యం ఒక జలధార ప్రవహిస్తూ ఉంటుంది. దానినే చింతామణి జలధార

పాక్ యువ పేసర్ సంచలన నిర్ణయం

పాకిస్తాన్ ఫాస్ట్ బౌలింగ్ సెన్సేషన్ ఇహసానుల్లా సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 22 ఏళ్లకే పాకిస్తాన్ క్రికెట్ లీగ్‌కు (%ూూ%) గుడ్‌బై చెప్పాడు. నిన్న జరిగిన పీఎస్-ఎల్-10 డ్రాఫ్ట్‌లో ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఫ్రాంచైజీలు పట్టించుకోకపోవడంతో చిర్రెత్తిపోయిన ఇహసానుల్లా ఇకపై పాకిస్తాన్ సూపర్ లీగ్ ఆడనని శపథం చేశాడు. వాస్తవానికి ఇహసానుల్లా తరుచూ గాయాల బారిన పడుతుండటంతో అతన్ని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. దేశవాలీ క్రికెట్‌లో రాణిస్తున్నా ఇహసానుల్లాపై ఫ్రాంచైజీలు ఆనాసక్తిని ?ప్రదర్శించాయి. ఇహసానుల్లా గంటకు 150 కిమీకు పైగా వేగంతో బౌలింగ్ చేస్తాడు. ఇహసానుల్లాకు పేస్ కింగ్‌గా పేరుంది. పీఎస్ఎల్ డ్రాఫ్ట్ అనంతరం ఇహసానుల్లా ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. తాను కోపంలో ఈ నిర్ణయం తీసుకోలేదని చెబుతూనే పీఎస్ఎల్ ఫ్రాంచైజీలపై అసహనం వ్యక్తం చేశాడు. నెలన్నర రోజుల్లో పీఎస్ఎల్ ఫ్రాంచైజీలకు తానేంటో తెలిసొచ్చేలా చేస్తానని అన్నాడు. దేశవాలీ క్రికెట్ ఆడి సత్తా చాటుతానని తెలిపాడు. పీఎస్ఎల్‌లో కాకుండా దేశవాలీ క్రికెట్‌లో బాగా పెర్ఫార్మ్ చేసి పాకిస్తాన్ జట్టుకు ఎంపికవుతానని అన్నాడు. కాగా, నిన్న జరిగిన పీఎస్ఎల్ డ్రాఫ్ట్‌లో అన్ని ఫ్రాంచైజీలు స్టార్ ఆటగాళ్లను ఎంపిక చేసుకుని తమ జట్లను పటిష్టం చేసుకున్నాయి. డ్రాఫ్ట్‌లో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, రస్సీ వాన్ దర్ డస్సెన్ లాంటి అంతర్జాతీయ ఆటగాళ్లను ఫ్రాంచైజీలు సొంతం చేసుకున్నాయి. పీఎస్ఎల్ 2025లో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ ఒకే ఫ్రాంచైజీకి ఆడనున్నారు. వీరిద్దరిని కరాచీ కింగ్స్ కొనుగోలు చేసింది. వార్నర్, కేన్ ద్వయం గతంలో ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడింది. పాకిస్తాన్ సూపర్ లీగ్ డ్రాఫ్ట్‌లో ఆయా ఫ్రాంచైజీలు సొంతం చేసుకున్న విదేశీ ఆటగాళ్లు..కరాచీ కింగ్స్- డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్, జేమ్స్ విన్స్, టిమ్ సీఫర్ట్, ఆడమ్ మిల్నే, మొహమ్మద్ నబీ, లిటన్ దాస్ లాహోర్ ఖలందర్స్- కుసాల్ పెరీరా, డారిల్ మిచెల్, సికందర? రజా, సామ్ కర్రన్, రిషద్ హొసేన్, డేవిడ్ వీస్, సామ్ బిల్లింగ్స్ ముల్తాన్ సుల్తాన్స్- మైఖేల్ బ్రేస్-ెవెల్, డేవిడ్ విల్లే, గుడకేశ్ మోటీ, జాన్సన్ ఛార్లెస్, షాయ్ హోప్, జాషువ లిటిల్, క్రిస్ జోర్డన్ ఇస్లామాబాద్ యునైటెడ్- మాథ్యూ షార్ట్, ఆండ్రియస్ గౌస్, బెన్ ద్వార్షుయిష్, రిలే మెరిడిత్, జేసన్ హోల్డర్, రస్సీ వాన్ దర్ డస్సెన్, కొలిన్ మున్రో క్వాట్టా గ్లాడియేటర్స్- ఫిన్ అలెన్, కైల్ జేమీసన్, అకీల్ హొసేన్, రిలీ రొస్సో, మార్క్ చాప్‌మన్, సీన? అబాట్, కుసాల్ మెండిస్ పెషావర్ జల్మీ- బ్రెయాంట్, కొర్బిన్ బాష్, అల్జరీ జోసఫ్, ఇబ్రహీం జద్రాన్, నహిద్ రాణా, టామ్ కొహ్లెర్ కాడ్‌మోర్

పూరన్ సిక్సర్ల సునామీ..
బోణీ కొట్టిన ముంబై ఇండియన్స్..

హోప్ సెంచరీ వృధా

ఇంటర్నేషనల్ లీగ్ టీ20 టోర్నీలో ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్ బోణీ కొట్టింది. దుబాయ్ క్యాపిటల్స్‌తో నిన్న (జనవరి 13) జరిగిన మ్యాచ్‌లో 26 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ ఎమిరేట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. టామ్ బాంటన్ (52 బంతుల్లో 74బీ 9 ఫోర్లు, 2 సిక్సర్లు), నికోలస్ పూరన్ (29 బంతుల్లో 59బీ 2 ఫోర్లు, 6 సిక్సర్లు) అర్ద సెంచరీలతో రాణించారు. కెప్టెన్ నికోలస్ పూరన్ అర డజను సిక్సర్లతో సునామీ సృష్టించాడు. ముంబై ఇన్నింగ్స్‌లో పోలార్డ్ (19 బంతుల్లో 22బీ 2 ఫోర్లు, సిక్స్), ముహమ్మద్ వసీం (18) రెండంకెల? స్కోర్లు చేశారు. క్యాపిటల్స్ బౌలర్లలో గుల్బదిన్ నైబ్ మూడు వికెట్లు పడగొట్టగా.. ఓలీ స్టోన్ 2, చమీరా ఓ వికెట్ దక్కించుకున్నారు. హోప్ సెంచరీ వృధా ఛేదనలో క్యాపిటల్స్ ఓపెనర్ షాయ్ హోప్ (59 బంతుల్లో 101బీ 11 ఫోర్లు, 3 సిక్సర్లు) సెంచరీ చేశాడు. హోప్‌కు మరో ఎండ్ నుంచి ఎలాంటి సహకారం అందలేదు. బెన్ డంక్ (10), బ్రాండన్ మెక్‌ముల్లెన్ (16), గుల్బదిన్ నైబ్ (12) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. సికందర్ రజా (6), దుసన్ షనక (0) విఫలమయ్యారు. క్యాపిటల్స్ నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికి 6 వికెట్లు కోల్పోయి 161 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఫజల్ హక్ ఫారూఖీ, అల్జరీ జోసఫ్ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. వకార్ సలామ్‌కిల్, అల్లా ఘజన్‌ఫర్ చెరో వికెట్ దక్కించుకున్నారు. క్యాపిటల్స్ చేసిన స్కోర్‌లో హోప్ ఒక్కడే మూడొంతులు చేయడం విశేషం. 161 పరుగుల్లో హోప్ 101 పరుగులు చేయగా.. మిగతా బ్యాటర్లు, ఎక్స్‌ట్రాల రూపంలో 60 పరుగులు వచ్చాయి.

స్పోర్ట్స్ న్యూస్

రాణించిన రబాడ.. ముంబై ఇండియన్స్ ఘన విజయం

సౌతాఫ్రికా టీ20 లీగ్-2025లో ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్ రెండో విజయం నమోదు చేసింది. పార్ల్ రాయల్స్‌తో నిన్న (జనవరి 13) జరిగిన మ్యాచ్‌లో 33 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ కేప్‌టౌన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. రీజా హెండ్రిక్స్ (37 బంతుల్లో 59బీ 8 ఫోర్లు, సిక్స్) అర్ద సెంచరీతో రాణించాడు. రస్సీ వాన్ డెర్ డస్సెన్ (33 బంతుల్లో 43బీ 3 ఫోర్లు, 2 సిక్సర్లు) ఓ మోస్తరు స్కోర్ చేశాడు. ఆఖర్లో డెలానో పాట్‌గెటర్ (18 బంతుల్లో 29బీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. కేప్‌టౌన్ ఇన్నింగ్స్‌లో ర్యాన్ రికెల్టన్ 8, కొలిన్ ఇంగ్రామ్ 7, జార్జ్ లిండే 1, జూనియర్ ఏబీడి 14, అజ్మతుల్లా 2 (నాటౌట్) పరుగులు చేశారు. రాయల్స్ బౌలర్లలో గాలిమ్ 3 వికెట్లు పడగొట్టగా.. ఫోర్టుయిన్, మఫాకా, ముజీబ్ ఉర్ రెహ్మన్, లుంగి ఎంగిడి తలో వికెట్ దక్కించుకున్నారు. 173 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాయల్స్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 139 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్లు డ్రి ప్రిటోరియస్ (26), జో రూట్ (26), వన్‌డౌన్ బ్యాటర్ సామ్ హెయిన్ (20), ముజీబ్ రెహ్మాన్ (34), మఫాకా (22 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. ఈ లీగ్‌లో ఆడుతున్న ఏకైక భారతీయుడు దినేశ్ కార్తీక్ దారుణంగా విఫలమయ్యాడు. డీకే 7 బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. కెప్టెన్ డేవిడ్ మిల్లర్ (1) కూడా నిరాశపరిచాడు. ఎంఐ బౌలర్లలో జార్జ్ లిండే 3 వికెట్లు పడగొట్టగా.. రబాడ, కెప్టెన్ రషీద్ ఖాన్ తలో రెండు, అజ్మతుల్లా ఒమర్‌జాయ్ ఓ వికెట్ దక్కించుకున్నారు. రబాడ అద్భుతమైన స్పెల్ వేశాడు. తొలి రెండు ఓవర్లను మెయిడిన్ చేసి రెండు వికెట్లు తీశాడు. మ్యాచ్ విన్నింగ్ స్పెల్ వేసిన రబాడకే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఈ గెలుపుతో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి వెళ్లింది.

టి20 ప్రపంచకప్..
టీమిండియా ఘన విజయం

కౌలాలంపూర్: ఐసీసీ మహిళల అండర్%-%19 టి20 ప్రపంచకప్‌కు ముందు డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు వార్మప్ మ్యాచ్‌లో భారీ విజయంతో శుభారంభం చేసింది. సోమవారం జరిగిన ఈ సన్నాహక పోరులో భారత్ ఏకంగా 119 పరుగుల భారీ తేడాతో స్కాట్లాండ్‌పై జయభేరి మోగించింది. ముందుగా బ్యాటింగ్ చేపట్టిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. కమలిని (23 బంతుల్లో 32) టాప్‌స్కోరర్ కాగా, తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష (26), కెప్టెన్ నికీ ప్రసాద్ (25) సనిక చల్కే (17) సహచరులకూ బ్యాటింగ్ ప్రాక్టీస్ అవకాశమిచ్చేందుకు రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరిగారు. ప్రత్యర్థి బౌలర్లలో అమీ బల్డీ (2/13) కాస్త ప్రభావం చూపింది. 3 ఓవర్లు వేసిన ఆమె 13 పరుగులే ఇచ్చింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన స్కాట్లాండ్‌ను భారత బౌలర్లు 18.5 ఓవర్లలో 45 పరుగులకే ఆలౌట్ చేశారు. వైజాగ్‌కు చెందిన షబ్నమ్ షకీల్, వైష్ణవి శర్మ, సోనమ్ యాదవ్ తలా 2 వికెట్లు తీశారు. సోమవారం జరిగిన మిగతా వార్మప్ మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా 140 పరుగుల తేడాతో ఆతిథ్య మలేసియాను ఓడించగా, వెస్టిండీస్ 9 పరుగుల తేడాతో నేపాల్‌పై గట్టెక్కింది. అమెరికా జట్టు 13 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌కు షాక్ ఇచ్చింది. బంగ్లాదేశ్ 4 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపొందగా, ఇంగ్లండ్ 9 వికెట్ల తేడాతో సమోవాపై ఘనవిజయం సాధించింది. పాకిస్తాన్ 11 పరుగులతో నైజీరియాను ఓడించింది. ప్రధాన టోర్నీ ఈనెల 18 నుంచి జరుగుతుంది. అయితే భారత జట్టు తమ తొలి మ్యాచ్‌ను ఆదివారం వెస్టిండీస్‌తో ఆడుతుంది. రెండేళ్ల క్రితం 2023లో దక్షిణాఫ్రికాలో తొలిసారిగా నిర్వహించిన మహిళల అండర్%-%19 మెగా ఈవెంట్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఫైనల్లో 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను కంగుతినిపించింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com